మీ ఆత్మీయులలో... స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY, VISAKHAPATNAM-530 003
Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

Years of Excellence
విజయభాను వార్షికోత్సవ శుభాకాంక్షలు

విశాఖపట్నం, గురువారం 09-11-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 48 సంచిక : 52 పేజీలు : 08 వెల : 1 రూపాయి

సీఎం జగన్‌ను కలిసిన జర్నలిస్టులు

తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని జర్నలిస్టు సంఘం నాయకులు, సీనియర్ జర్నలిస్టులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిశారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించినందుకు సీఎంకు ధన్యవాదాలు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత సీఎం వైఎస్సార్ ఇళ్ల స్థలాలు ఇచ్చారని గుర్తుచేశారు. అప్పుడు ఇళ్ల స్థలాలు పొందిన జర్నలిస్టులు ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత మీ ప్రభుత్వం మాత్రమే ఇళ్ల స్థలాలు ఇస్తోందన్నారు. దీనికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ముఖ్యమంత్రితో అన్నారు. కొందరికే కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్క జర్నలిస్టుకీ రాష్ట్రవ్యాప్తంగా ఇళ్లస్థలాలు ఇవ్వడం జర్నలిస్టులందరికీ సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ నిర్ణయం ద్వారా మేనిఫెస్టోలో ఉన్న హామీని నిలబెట్టుకున్నామని సీఎం జర్నలిస్టులతో అన్నారు. ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న 99.5 శాతం హామీలను నెరవేర్చామన్నారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయమని సీఎం అధికారులను అక్కడే

తరువాయి 2లో..

నేడు సొంత జిల్లాకు సీఎం జగన్..

రెండు రోజుల పర్యటన

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజులపాటు సొంత జిల్లాల్లో పర్యటించనున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు 09, 10వ తేదీల్లో ఆయన అక్కడికి వెళ్లనున్నారు. గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం కుమారుడి వివాహ వేడుకలో సీఎం జగన్ పాల్గొంటారు. ఆపై మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలోనూ పాల్గొంటారు. అటు నుంచి సొంత నియోజకవర్గం పులివెందుల (వైఎస్ఆర్ జిల్లా)లో శ్రీకృష్ణుడి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. పులివెందులలోనే శిల్పారామంను ప్రారంభిస్తారు. ఆపై శ్రీస్వామి నారాయణ్ గురుకుల్ స్కూల్‌కు సీఎం జగన్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. ఏపీ కార్ల్ ప్రాంగణంలో అగ్రిక్లచర్, హార్టికల్చర్ కాలేజీలు స్టేట్ ఆఫ్ ఆర్ట్‌సెంట్రల్ టెస్టింగ్ లేబరేటరీ, అగ్రికల్చర్ హార్టికల్చర్ ల్యాబ్‌లను ప్రారంభిస్తారు. ఆపై ఆదిత్య బిర్లా యూనిట్‌ను సీఎం జగన్ సందర్శిస్తారు. అనంతరం సీవీ సుబ్బారెడ్డి నివాసానికి వెళ్తారు. ఆ రాత్రికి ఇడుపులపాయ వైఎస్ఆర్ ఎస్టేట్ గెస్ట్‌హౌజ్‌లో బస చేస్తారు. ఇక 10వ తేదీ ఇడుపులపాయలో ఆర్‌కే వ్యాలీ పోలీస్ స్టేషన్‌ను సీఎం జగన్ ప్రారంభిస్తారు. అనంతరం ఎకో పార్క్ వేముల మండలం ప్రజాప్రతినిధులతో సమావేశం అవుతారు.

నీతీశ్‌జీ.. ఇంకా ఎంతగా దిగజారుతారు

'జనాభా నియంత్రణ' వ్యాఖ్యలపై మోదీ ఆగ్రహం



దిల్లీ: జనాభా నియంత్రణ విషయంలో మహిళల విద్యకున్న ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ బిహార్ సీఎం నీతీశ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. వీటిని ఉద్దేశిస్తూ.. ప్రధాని మోదీ తీవ్రంగా స్పందించారు. ఇంకా ఎంతగా దిగజారి పోతారంటూ నీతీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మధ్య ప్రదేశ్‌లోని గుణలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా మోదీ ఈ విధంగా మాట్లాడారు. 'ప్రతిపక్షాల అహంకార కూటమిలో పెద్దనేత అయిన ఆయన.. నిన్న అసెంబ్లీలో మహిళలను ఉద్దేశించి అసభ్య పదజాలం ఉపయోగించారు. ఇలాంటి మాటలు వాడటం పట్ల వారికి సిగ్గుగా అనిపించడం లేదా..? ఆ కూటమిలోని ఏ ఒక్కనేత కూడా నీతీశ్ మాటలను ఖండించలేదు. మహిళల గురించి ఈ రకమైన ఆలోచన ఉన్నవారు మీకు ఏదైనా మంచి చేయగలరా.. మన తల్లులు, సోదరీమణుల పట్ల ఇలాంటి దురుద్దేశంతో దేశాన్ని అవమానిస్తున్నారు. మీరు ఇంకా ఎంతగా దిగజారిపోతారు..' అంటూ నీతీశ్ వ్యాఖ్యలను ఆక్షేపించారు. ఇటీవల బిహార్ లో నిర్వహించిన కులగణనకు సంబంధించిన నివేదికను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ.. చదువుకున్న మహిళలు తమ భర్తలను నియంత్రించగలరని వ్యాఖ్యానించారు. "భర్తల చర్యల వల్ల జననాలు పెరిగాయి. అయితే చదువుకున్న మహిళకు భర్తను ఎలా నియంత్రించాలో తెలుసు. అందుకే ఇప్పుడు జననాల రేటు తగ్గుతూ వస్తోంది" అని మాట్లాడారు. ఈ మాటలపై దుమారం రేగడంతో నీతీశ్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. 'నా మాటలు మిమ్మల్ని ఇబ్బందికి గురిచేస్తే.. వాటిని ఉపసంహరించుకుంటా' అని పేర్కొన్నారు.

తిరుమలలో ఎస్ఈడీ, శ్రీవాణి టికెట్లు, గదుల కోటా నవంబరు 10న విడుదల

తిరుమల: తిరుమలలో శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, శ్రీవాణి టికెట్లు, గదుల కోటాను నవంబరు 10న విడుదల చేయనున్నట్టు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. డిసెంబరు 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి రూ.300ల ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు, రూ.10వేల శ్రీవాణి టికెట్లు, గదుల కోటాను నవంబరు 10న ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. 2.25 లక్షల రూ.300ల ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను ఉదయం 10 గంటలకు, రోజుకు 2వేల చొప్పున 20వేల శ్రీవాణి టికెట్లను మధ్యాహ్నం 3గంటలకు, గదుల కోటాను సాయంత్రం 5గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని తితిదే అధికారులు తెలిపారు.

సీఎంపై అసభ్య పోస్టులు పెడితే ఆస్తులు అటాచ్ చేస్తాం

అమరావతి: ఏపీ సీఎం జగన్ కుటుంబ సభ్యులపై అసభ్య పోస్టులు పెట్టే వారి ఆస్తులను అటాచ్ చేస్తామని సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులపై ఆయన మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెట్టామని చెప్పారు. త్వరలోనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని సోషల్ మీడియా అకౌంట్స్ గుర్తించామని.. నిందితుల ఆస్తులు కూడా అటాచ్ చేసే దిశగా చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ప్రతిపక్ష నేతలపై సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులపైనా కూడా చర్యలు ఉంటాయని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కొన్నింటిని గుర్తించి తొలగించామన్నారు. న్యాయ వ్యవస్థను

తరువాయి 2లో..

వైఎస్ భాస్కర్ రెడ్డికి మధ్యంతర బెయిల్

హైదరాబాద్: మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న వైఎస్ భాస్కర్ రెడ్డికి మధ్యంతర బెయిల్ మంజూరైంది. నవంబర్ 30 వరకు ఆయనకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను సీబీఐ కోర్టు మంజూరు చేసింది. డిసెంబర్ 1న ఉదయం 10.30 గంటలకు చంచల్‌గూడ జైలుకు వెళ్లాలని ఆదేశించింది. అలాగే కోర్టులో భాస్కర్‌రెడ్డి తన పాస్ పోర్టును సరెండర్ చేయడంతో పాటు తన చిరునామా వివరాలు కోర్టు, సీబీఐకి ఇవ్వాలని స్పష్టం చేసింది. చికిత్సకు వెళ్లాల్సి వస్తే ఆ వివరాలను సీబీఐకి తెలపాలని షరుతుల్లో పేర్కొంది. కుటుంబ సభ్యులను తప్ప మిగతా ఎవరినీ కలవొద్దని తెలిపింది. సెప్టెంబర్ 20 నుంచి వైఎస్ భాస్కర్‌రెడ్డి ఎస్కార్ట్ బెయిల్‌పై ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ బెయిల్‌ను మధ్యంతర బెయిల్‌గా మారుస్తూ సీబీఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

వైజాగ్ పరిపూర్ణ ఆకర్షిత నగరం

– కేరమెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్

విశాఖపట్నం నవంబర్ 8:– విశాఖ నగరం ఆకర్షిత నగరంగా అందరిని ఆకట్టుకుంటూ ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా వుందని అమెరికాకు చెందిన కేరమెల్ సిటీ గౌరవ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆర్.కె. బీచ్ కాళీమాత ఆలయం ఎదురుగా బీచ్ నందు జివిఎంసి ఏర్పాటు చేసిన "స్వచ్ఛత ఇకో–వైజాగ్ అవార్డు" (SEVA అవార్డు) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేరమెల్ సిటీ మేయర్ మాట్లాడుతూ, విశాఖ నగరం ప్రపంచంలోనే ఆకర్షనీయ నగరాలలో ఒకటిగా నిలిచిందని, ప్రకృతి పరంగా విశాఖ నగరం పర్యాటకులను ఆకర్షిస్తుందని అన్నారు. విశాఖ నగర అందాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. జివిఎంసి అమలు చేస్తున్న స్వచ్ఛత ఇకో–వైజాగ్ కార్యక్రమాల ద్వారా విశాఖ నగరానికి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ స్వచ్ఛత ఈకో వైజాగ్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జివిఎంసి నన్ను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా వుందని ఆనందాన్ని వ్యక్తం చేసారు. అనంతరం ఆయన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ లు, వార్డ్ సభ్యులు, జివిఎంసి అధికారులతో కలసి "స్వచ్ఛత ఇకో–వైజాగ్ అవార్డు" లోగోను, బ్రోచర్ ను మరియు స్వచ్ఛ దీపావళి డిజిటల్ సిగ్నేచర్ కాంపెయిన్ ను ప్రారంభించి స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి ప్రతిజ్ఞను చేసారు. అనంతరం విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ, మన విశాఖ నగరాన్ని ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాల కలిగిన పర్యావరణ నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన కార్యక్రమమే ఇకో–వైజాగ్ అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖను పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపట్టారని, విశాఖ

తరువాయి 2లో..

24 న డీసీసీబీ బ్రాంచ్ ప్రారంభోత్సవం

నర్సీపట్నం లో డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు వెల్లడి

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : మున్సిపాలిటీలోని రామారావు పేటలో నూతనంగా నిర్మించిన డిసిసిబి బ్రాంచ్ మరియు పిఏసిఎస్ శాఖ త్వరలోనే ప్రారంభిస్తామని డిసిసిబి చైర్మన్ కోలా గురువులు తెలియజేశారు. ఇక్కడ నిర్మాణంలో ఉన్న భవనాన్ని ఆయన పరిశీలన చేశారు. ఆయనకు సంఘ చైర్పర్సన్ గుడివాడ సన్యాసి నాయుడు, మెంబర్లు గవిరెడ్డి స్వామి నాయుడు, గవిరెడ్డి శ్రీనివాసు తదితరులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన బ్రాంచ్ పిఏసిఎస్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. బ్యాంకు ఖాతాదారులు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పంచకర్లకు మద్దతుగా మడక ప్రసాద్ భారీ ర్యాలీ

పరవాడ:-పెందుర్తి నియోజకవర్గం పెదముసిడివాడ పంచాయితి బలిరెడ్డి అప్పారావు ఆధ్వర్యములో శివారులో గల నక్కవానిపాలెం గ్రామంలో 12వ వార్డు మెంబర్ అయినటువంటి యువ నాయకులు మడక ప్రసాద్ , బల్లిరెడ్డి జానకిరామ్,నారపిన్ని ప్రసాద్, జనసేన వీరమహిళ శ్రీమతి మడక గౌరి,ఆడారి రాజీవ్ కుమార్ ,రాపర్తి శేఖర్, ,బాలిరెడ్డి శంకర్ నాయుడు,షణ్ముఖ్,దాసరి వెంకటేష్,నారపిన్ని శేఖర్,నారపిన్ని నూకరాజు ,బాలిరెడ్డి శ్రీను,గవిరెడ్డి కిరణ్, మడక కార్తిక్, గెట్టావేణు, ,పిల్లా నవీన్, మొప్పాడ దేవ,ధీరజ్, విజయ్, మడక ఈశ్వరరావు ,బలిరెడ్డి మారుతి, నారపిన్ని దిలీప్,గెట్టా వెంకటేష్,మజ్జి రమణ,బాలిరెడ్డి రమణ,నారపిన్ని శ్రీను ,నారపిన్ని పెంటయ్య,మడక సత్యం,భారీ బైక్‌ల ర్యాలీలో జనసైనికులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేశారు.అలాగే ఉమ్మడి విశాఖ సమన్వయ కమిటీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు కి నక్కవానిపాలెం గ్రామం మడక ప్రసాద్ ఆధ్వర్యములో జనసైనికులు, వీరమహిళలు పాల్గొని భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు..

25 నుంచి విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవం

విశాఖపట్నం:- విశాలాంధ్ర బుక్ హౌస్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే లివిశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవంలి ఈ నెల 25 నుంచి డిసెంబర్ 15 వరకు స్థానిక టర్నర్ చౌల్ట్రీలో జరగనుంది. పుస్తక మహోత్సవ ప్రచార గోడపత్రికను బుధవారం సాయంత్రం విశాఖ డీసీపీ-1 (L&O) కె శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర ప్రచురణ సంస్థలు తెలుగు సాహిత్యం విస్తరణకు విశేష కృషి చేస్తోందని అన్నారు. పుస్తక మహోత్సవాన్ని పుస్తక ప్రియులు, సాహితీ వెత్తలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో బుక్ హౌస్ మేనేజర్ పి ఎ రాజు, అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు,సభ్యులు సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి,శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారా...

లేదా బొర్రగుహల్ని అప్పగిస్తారా... అఖిలపక్ష నాయకులు డిమాండ్

అనంతగిరి, విజయభాను న్యూస్, అల్లూరు జిల్లాలో గల ఆర్ యూనిట్లో పర్యాటకశాఖలో కాంట్రాక్ట్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీవేజ్ పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తారా లేదా బొర్రాగుహాలను అప్పగిస్తారా అంటూ అఖిలపక్ష సమావేశంలో నాయుకులు డిమాండ్ చేశారు. మండలంలోని బొర్రాగుహల వద్ద బుదవారం కార్మికులందరూ తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి వైఎస్ఆర్సిపి సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని, కార్మికులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా జడ్పిటిసి దిసరి గంగరాజు, సర్పంచ్ అప్పారావు, టొకూరు సర్పంచ్ కిల్లో మోస్య, మాట్లాడుతూ కార్మికులు సమ్మె కు అనంతగిరి సి ఐ టీ యు మండలం కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తామని కొనియాడారు,ఎంపీటీసీ అరుణ , నవీన్, సమత ఆర్గనైజషన్ నుంచి సతీష్ మాట్లాడుతూ కార్మికులు డిమాండ్ పరిస్కరించాలని లేకపోతె ఆందోళన సమ్మె కు సంపూర్ణ మద్దతుఇస్తామని చెప్పారు,మాట్లాడుతూ... కార్మికులు న్యాయపరమైన సమస్య పరిష్కారానికి పర్యాటకశాఖ స్పందించకపోవడం దారుణ మని, 2010లో చేసిన ఒప్పందాన్ని అమలు చేయలేదని, అలాగే పర్యాటకశాఖలో పని చేస్తున్న కార్మికులందరికీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, తదితర సంవత్సర పరిష్కరిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇస్తున్నారే తప్ప నెరవేర్చడం లేదని, శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారా లేదంటే బొర్రా గుహలను అప్పగిస్తారా అంటూ ప్రధాన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల 11 నుంచి కార్మికులందరూ సమ్మె చేపడుతున్నారని, పూర్తి మద్దతు ఉంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు గంగరాజు,అల్లూరి జిల్లా అధ్యక్షులు ఆర్ ఆర్ నర్సింహా రాజు,బాబురావు, ఓనది, ధర్మ, సన్యాసమ్మ, బుద్దురాజు నరసింహారాజు, బ్రో అధ్యక్షులు రవి, అడ్వకేట్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : విశాఖ ఉక్కు పోరాటానికి బుధవారం నాటికి 1000 రోజులు అవుతున్న సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చిన మేరకు ప్రైవేట్ స్కూల్, కాలేజీల యాజమాన్యం బుధవారం బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొన్నాయి. భీమునిపట్నం,తగరపువలస లలో ఉన్న ప్రైవేట్ కాలేజ్ లు ,ప్రైవేట్ స్కూల్స్ స్వచ్ఛందంగా మూసివేసి బంద్ కు మద్దతు ఇచ్చారు.

చిట్టివలస పెద్ద చెరువును ఆక్రమణలు నుండి కాపాడండి : పిట్ట సురేష్

భీమునిపట్నం : విజయభాను న్యూస్ జీ వి ఎం సీ భీమిలీ జోన్ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము కి చిట్టివలస పెద్ద చెరువు ను ఆక్రమణలనుండి కాపాడమని టిడిపి విశాఖ పార్లమెంటరీ సెక్రెటరీ పిట్ట సురేష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టివలస సర్వేనెంబర్ 24 లో 36 ఎకరముల 40 సెంట్ల విస్తీర్ణంలో పెద్ద చెరువు ఉంది. ఇటీవల దీనిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందు నిమిత్తం ఇప్పటివరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉన్న ఈ చెరువును జీవీఎంసీ వారికి అప్పగించడం జరిగిందని కానీ చెరువు స్థలం ఆక్రమణలకు గురైందని ఆరోపించారు.ప్రజాహితార్థం ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడమని డిపార్ట్మెంట్ ద్వారా సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించి, ఆక్రమణలు తొలగించి చెరువు అభివృద్ధి కార్యక్రమం నిర్వహించమని జోనల్ కమిషనర్ రాముని కోరడమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

అట్టాడ రవితేజ క్రానిక్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నందున విశాఖపట్నంలోని పినాకిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని అభ్యర్థనతో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వారిని ఆశ్రయించారు. సదరు అభ్యర్థన పై శ్రీ జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారు, మానవతా దృక్పథంతో సంజీవని నిధి నుండి రూ.15,000/- మంజూరు చేశారు. సదరు మంజూరు కాబడిన ఆర్థిక సహాయం రూ.15,000/- నగదును శ్రీ జిల్లా కలెక్టర్, విశాఖపట్నం ఆదేశములు మేరకు చెక్కు రూపముగా ఈరోజు అనగా 08.11.2023న శ్రీ జిల్లా రెవెన్యూ అధికారి, విశాఖపట్నం వారిచే శ్రీ అట్టాడ రవితేజకు అందచేయబడినది.

అక్రమ బడ్డీలు తొలగించిన అధికారులు

విశాఖ రురల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ జోన్ 2 పరిధి 6వ వార్డు పిఎం పాలెం చివరి బస్ స్టాప్ సమీపంలో ఉన్న అక్రమ బడ్డీలపై జీవీఎంసీ అధికారులు బుధవారం ఉక్కుపాదం మోపారు. ఇప్పటి వరకు వున్న తాత్కాలిక షాపులను శాశ్వత కట్టడాలుగా మార్చేస్తున్నారు. కొత్తగా మరికొంత మంది వచ్చి రోడ్డుకు ఇరువైపులా వున్న ఖాళీ స్థలాలను ఆక్రమిస్తున్నారు. దీంతో ఆ రోడ్డు ట్రాఫిక్ సమస్య మరింత జటిలం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి జీవీఎంసీ అధికారులు ముందడుగు వేసి అక్రమంగా ఉన్న బడ్డీలను తొలగించారు. ఇకపై ఎవరైనా అక్రమంగా బడ్డీలు పెట్టినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

సీఎంపై అసభ్య పోస్టులు పెడితే ఆస్తులు అటాచ్ చేస్తాం

కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం జగన్, కుటుంబ సభ్యులపై పోస్టులు పెడుతున్న వారిలో టీడీపీ నేత కార్తీక్‌రెడ్డి, సమరసింహారెడ్డి, చిత్రలహరి, వైసీపీ మొగుడు అకౌంట్స్ గుర్తించామని పేర్కొన్నారు. విదేశాల నుంచి పెట్టే పోస్టుల విషయంలో ఎంబసీతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. 202 సోషల్ మీడియా అకౌంట్స్‌ను మానిటరింగ్ చేస్తున్నామని వెల్లడించారు. 2 నెలల్లో కొత్తగా 31 కొత్త సోషల్ మీడియా అకౌంట్స్ గుర్తించామని.. అసభ్య పోస్టులను షేర్, లైక్ చేస్తున్న వారిపై 2,972 సైబర్ బుల్లయింగ్ షీట్స్ ఓపెన్ చేసినట్లు సీఐడీ చీఫ్ సంజయ్ వెల్లడించారు.

సీఎం జగన్‌ను కలిసిన జర్నలిస్టులు

ఆదేశించారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల విషయంలో ఎప్పటికప్పుడు పురోగతిని తనకు నివేదించాలన్నారు. జాప్యానికి తావులేకుండా, భూముల గుర్తింపు సహా తదితర అంశాలపై నిర్దిష్టమైన ప్రణాళిక ఏర్పాటుచేసుకుని ముందుకువెళ్లాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

సీఎంని కలిసిన వారిలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు(జాతీయ మీడియా) దేవులపల్లి అమర్, ఏపీయూడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నేతలు జి.ఆంజనేయలు, ఎస్.వెంకటరావు, ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీవీఆర్ కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

వైజాగ్ పరిపూర్ణ ఆకర్షిత నగరం

స్వచ్ఛతకు, కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు జివిఎంసి అనేక చర్యలు చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా జివిఎంసి పరిదిలో వున్న వార్డ్ ల అభివృద్ధి కొరకు వార్డు స్థాయిలో ఆరోగ్యవంతమైన పోటీతత్వాన్ని పెంపొందించి స్వచ్ఛ వార్డులుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ అవార్డు లు థర్డ్ పార్టీ ఏజెన్సీస్ ద్వారా సర్వే నిర్వహించిన అనంతరం మొదటి రాంక్ సాదించిన వార్డ్ కు రూ.20 లక్షలు, రెండవ రాంక్ సాదించిన వార్డ్ కు రూ.10 లక్షలు, మూడవ రాంక్ సాదించిన వార్డ్ కు రూ.5 లక్షలు నగదు ప్రైజ్ ను అందిస్తూ, ఆ నగదు ప్రైజ్ లను ఆయా వార్డ్ ల అభివృద్ధి కి వినియోగించడం జరుగుతుందన్నారు. అలాగే మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్

అఫైర్స్ వారి మార్గదర్శకాల ప్రకారం రానున్న దీపావళిని కాలుష్య రహితంగా, ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణ హితమైన వస్తువులతో హరిత దీపావళిని "స్వచ్ఛ దీపావళి - శుభ దీపావళి" గా నగర ప్రజలందరూ జరుపుకోవాలని, ఏర్పాటు చేసిన స్వచ్ఛ దీపావళి సెల్ఫి బూత్ లో ఫోటో తీసుకొని Q.R. కోడ్ ను స్కాన్ చేసి సోషల్ మీడియా లో పోస్ట్ చేసి విశాఖ నగర అభివృద్ధి కి సహకరించవలసిందిగా మేయర్ తెలిపారు.

అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ఎంతో ఆకర్షనీయమైన విశాఖ నగరాన్ని మరింత సుందర నగరంగా, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి వార్డుల స్థాయిలో స్వచ్ఛతను మరింత పెంపొందించేందుకు స్వచ్ఛత ఇకో-వైజాగ్ అవార్డులను (సేవా అవార్డులు) కార్యక్రమాన్ని ప్రారంభించిదన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ లు పెద్దింటి ఉషశ్రీ, రెయ్యి వెంకట రమణ, బిపిన్ కుమార్ జైన్, బీశెట్టి వసంత, అదనపు కమీషనర్ లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసి రావు, ఎస్.ఎస్.వర్మ, సెక్రటరీ నల్లనయ్య, జోనల్ కమీషనర్ లు శివ ప్రసాద్, సింహాచలం, రాము, మల్లయ్య నాయుడు, సూపరింటెండింగ్ ఇంజనీర్ వై.క్రిష్ణారావు,సి.ఎం.ఒ.హెచ్. డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్ కుమార్, ఎ.ఎం.ఒ.హెచ్. సి.హెచ్.సత్యనారాయణ, బయాలజిస్ట్ సాంబ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్య "విద్యా" కేంద్రాలు ప్రారంభం

అనంతగిరి, విజయభాను న్యూస్ : స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోటరీ ఇండియా టరసీ మిషన్ కోల్కతా వారి సహకారంతో కొండిబ గ్రామంలో ప్రారంభించుట జరిగింది. ఈనాటి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా స్థానిక మండల పరిషత్ అధ్యక్షురాలు అయిన శ్రీమతి శెట్టి నీలవేణి, జెడ్.పి.టి.సి శ్రీ ధీసరి గంగరాజు, స్థానిక సర్పంచ్ శ్రీమతి పి.పున్నమ్మ మరియు డాక్టర్ ఎమ్. వెంకటేశ్వరావు రోటరీ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ తో పాటు స్థానిక పంచాయతీ వార్డ్ మెంబర్స్ ఎం. పి. టి. సి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షురాలు శ్రీమతి శెట్టి నీలవేణి మాట్లాడుతూ విద్యాభివృద్ధి కొరకు సమిద సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందించి ప్రతి ఒక్క నిరక్షరాస్యురాలు కనీస అక్ష రాస్యులుగా తయారు కావాలని అందుకొరకు ఈ విద్యాకేంద్రమును ఉపయోగించుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జడ్.పి.టీ.సి శ్రీ దీసరీ గంగరాజు మాట్లాడుతూ, సమిద సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు గిరిజన ప్రాంతాలలో చాలా అవసరం అని అదేవిధంగా విద్య వలన ప్రతీ కుటుంబం అన్ని రంగాలలో అభివృద్ధి చెందును అని వివరించారు. కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ ఎలెక్ట్ శ్రీ డాక్టర్ . ఎమ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ కుటుంబం అక్షరాస్యులు అయితే ఆ కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యంగా, సామాజిక పరంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో "సమీద " కార్యదర్శి డి. వీరభద్రరావు మాట్లాడుతూ సమీద సంస్థ ఆర్. ఐ.ఎల్. ఎమ్. సంస్థ సహకారంతో పది వేలు మంది నిరక్ష వయోజనులను ఒక సంవత్సర కాలంలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యం తో ప్రణాళికబద్ధంగా మొదటి ఫేజ్ లో 3210 మందిలో 80 విద్యా కేంద్రాలు ప్రారంభించుట జరుగుచున్నదని ఇందు కొరకు అనంతగిరి, అరుకు, మరియు రావికమతం మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో ఈ విద్యా కేంద్రాలు నిర్వహించుటకు నిర్ణయించి కేంద్రాలు ప్రారంభించుట జరుగుచున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సమిద అధ్యక్షులు అయిన పడాల రమణ మరియు సంస్థ కోఆర్డినటర్లు అయిన డి బుద్ధరాజు. జన్ని సింహాద్రి, స్వాభి అప్పలరాజు, సమర్ధి కృష్ణ, మరియు సంస్థ వాలంటీర్లు పాల్గొన్నారు .

అయ్యప్ప మహా సంగమానికి ఆహ్వానం

-వైవీ సుబ్బారెడ్డి ని కలిసిన కార్యాచరణ కమిటీ సభ్యులు

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్, శ్రీ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సంయుక్త నిర్వహణ లో ఈ నెల 24,25,26 తేదీల్లో మద్దిలపాలెం ఏయూ గ్రౌండ్ లో జరగనున్న అయ్యప్ప మహా సంగమం కార్యక్రమానికి వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ని ఆహ్వానించారు. బుధవారం నగరం లో సుబ్బారెడ్డి ని కలిసిన సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను ట్రస్ట్ చైర్మన్ డా. పైలా ఆది మోహన్ రెడ్డి వివరించారు. ప్రధానంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుండి అయ్యప్ప భక్తులు వేలాది గా వస్తారని తెలిపారు. కేరళ శబరిమల నుండి ప్రధాన తంత్రి, తంత్రి, మేల్ శాంతిలు మహాసంగమం లో నిర్వహించే విలక్ ఉత్సవం, హోమాలు, ప్రత్యేక పూజలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప మహా సంగమం కోర్ కమిటీ చైర్మన్ ఎం. క్రిష్ణయ్య, వైఎస్సార్సీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి,కోర్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ధర్మాల శ్రీనివాసరెడ్డి, ట్రస్ట్ ప్రెసిడెంట్ బి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

వైసిపి గెలుపు కోసం సైనికుల్లా పనిచేద్దాం

వెన్నలపాలెం సభలో ఎమ్మెల్యే అదీప్ రాజు

పరవాడ :-పరవాడ మండలం వెన్నలపాలెం పంచాయతీ లో జగనన్న మా భవిష్యత్తు సంక్షేమ యాత్ర - మా నమ్మకం నువ్వే జగనన్నకార్యక్రమం లో భాగంగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ వెన్నలపాలెం పంచాయతీ లో వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో పాల్గొన్నారు., ముందుగా, గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వెన్నలపాలెం సర్పంచ్ వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, వెన్నెలపాలెం ఎంపీటీసీ వెన్నెల అరుణ కుమారి ఎమ్మెల్యే అదీప్ రాజ్ కి స్వాగతం పలికారు. అనంతరం ఈ సంక్షేమ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ , అరుహులై ఉండి పథకాలు అందలేని వారికి అందించడమే లక్ష్యంగా యాత్ర చేస్తున్నాను అని అన్నారు. ఈ పంచాయతీ పరిధి లో జగనన్న ముఖ్యమంత్రి అయినప్పటి నుండి మన ప్రభుత్వం నుండి 14 కోట్ల 84 లక్షల రూపాయలు సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు అందించడం జరిగింది అని తెలిపారు. మన ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గత 4 సంవత్సరాలు గా వారికి అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. ఇంటికి పెద్ద కొడుకులా గా, సమాజానికి మంచి పౌరుడు గా ఆలోచించి, సమాజంలో ఉన్న అందరు వృత్తిదారులు తరఫున అదేవిధంగా ఒక కుటుంబంలో స్త్రీ, పురుషులలో చిన్న వయసు నుంచి ముసలి వారు వరకు కూడా వారి సమస్యలను తన సమస్య లాగా ఆలోచించి చిత్తశుద్ధి గా ఆలోచించిన జగనన్న, వారికి ఏ సంక్షేమ పథకం వర్తింపచేయాలో ఆలోచించి ఒక పథకం ప్రకారం సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, దానికి ఈ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడమే నిలువెత్తు నిదర్శనమని,ఇంతటి దీర్ఘ దృష్టి కల జగనన్నను,ఆయన అందించే ఫలాలను మీదాకా నిష్పక్షపాతంగా మీకు చేర్చడానికి, మీరు తెలియజేస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చడానికి శాయశక్తులా కృషి చేసున్న తనను ఆశీర్వదించాలని కోరారు. రానిన్ను ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేద్దామని పేర్కొన్నారు...ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పరవాడ వైస్ ఎంపిపి లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, పెదమూషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రాపు వరలక్ష్మి సీతారామయ్య, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, వై.సి.పి నాయకులు పైల అప్పల నాయుడు, జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వెన్నెల సింహాద్రి, పైల సత్యనారాయణ(బొబ్బిలి) , బండారు శ్రీను, వాలంటీర్ లు, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసం కి ఎంతో దోహదపడతాయి అవంతీ

భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక ఎగువపేట శ్రీ పోలమాంబ పండుగ సందర్భంగా ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం వారి అధ్వర్యంలో మంగళ వారం జీవియంసి స్టేడియం లో శ్రీ పోలమాంబ క్రికెట్ టోర్నమెంట్ ను భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించి క్రీడాకారులు ను పరిచయం చేసుకొని కాసేపు వారితో ముచ్చటించారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవం లో బాగంగా అవంతి క్రీడాకారులు తో కాసేపు క్రీకెట్ ఆడి స్టేడియంలో క్రీడాకారులు తో సహా వీక్షకులు ను ఆహ్లాదపరిచారు ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసిక ఉల్లాసం శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని,క్రీడలును ఒక వినోదం గా స్నేహపూర్వకంగా తీసికొని క్రమశిక్షణ తో మైదానంలో ప్రశాంతమైన వాతావరణం సృష్టించాలని,ప్రతీ ఆటగాడు ప్రతీ టీం కూడా గెలుపే లక్ష్యంగా పోరాడిన చివరికి అంతిమంగా విజయం ఒకరి సొంతం అవుతుందనీ, అప్పుడే క్రీడల్లో స్ఫూర్తి ఆటగాళ్లతో స్నేహ బందాలు ఏర్పడతాయని స్ఫూర్తి నింపుతుందని అన్నారు అనంతరం నిర్వహుకులు మాట్లాడుతూ పోలమాంబ క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 26 వ తేదీ నుంచి 29 వ తేదీ వరుకూ ఉంటాయని,ఇందులో నియోజకవర్గం మొత్తం మీద 60 టీం లు పాల్గొంటాయని,పండుగ ముగింపు రోజున టోర్నీ లో విజేతలు గా నిలిచిన ప్రథమ విజేత టీం కు 20 వేలు రూ, ద్వితీయ విజేత 10 వేలు రూ బహుమతులు కప్ లు అందజేయడం జరుగుతుందనీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్సింగరావు కార్యదర్శి వాసుపల్లి కొండబాబు మాజీ కౌన్సిలర్ మైలపల్లి లక్షణ రావు గ్రామ పెద్ద వాసుపల్లి గరగయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై కేక్ కటింగ్స్ నిషేధం.. హెచ్చరించిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్, : మున్సిపల్ కార్పొరేషన్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ట్యాంక్‌బండ్ మీద ఇకపై కేక్ కటింగ్స్‌ను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది ఈ మేరకు ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. పుట్టినరోజు, పెళ్లి రోజు ఇలా ప్రత్యేక సందర్భం ఏదైనా హైదరాబాద్ వాసులు ట్యాంక్‌బండ్‌కు పరుగులు తీస్తుంటారు. అక్కడ అర్ధరాత్రి సమయంలో కేక్ కట్ చేసి పార్టీ చేసుకుంటుంటారు. కేరింతలు, ఫొటోలు, సెల్ఫీలతో నానా హంగామా చేస్తుంటారు. అయితే, ఇలాంటి వేడుకల కారణంగా చుట్టుపక్కల పరిసరాలు కలుషితం అవ్వడమేకాకుండా.. రోడ్డుపై వెళ్తున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ జీహెచ్ఎంసీకి, పోలీసులకు స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ ఫిర్యాదులపై ఎట్టకేలకు స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ట్యాంక్‌బండ్‌పై కేక్ కటింగ్స్‌ను నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. ఆ ప్రాంతాన్ని సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నామని.. పరిసరాల్లో చెత్తాచెదారం వేస్తే భారీ జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు.

పీఎంపాలెం లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాఖ రురల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి, నిబద్ధత, విజన్ ఉన్న నాయకుడు టీడీపీ అధినేత చంద్రబాబు అని అటువంటి నాయకుడుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబు అన్నారు. మహా విశాఖ జోన్ 2 పరిధి 6వ వార్డు పిఎం పాలెం ఆర్చ్ కాలనీలో తెలుగు యువత ఉపాధ్యక్షులు కె.వి.ఆర్ కేటరింగ్ అధినేత గరే గరునాథ్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అయన పాల్గున్నారు. అనంతరం ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాలు పంపిణి చేసి ప్రభుత్వ వైఫల్యాలు పై వివరించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో యువతకే కాదు రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. టీడీపీ అధికారం లోకి వచ్చిన తరువాత వివిధ వర్గాలకు చేపట్టనున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్ బాబు, గొలగాని సన్యాసి రావు, వార్డు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యన్నారాయణ, పోతిన రఘు, మహిళ అధ్యక్షురాలు బబ్బెలు, తాడేల లక్ష్మి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ అభిమాని కుటుంబానికి రూ.4.25 లక్షలు ఆర్థిక సాయం

(డాబా గార్డెన్స్ - విశాఖ దక్షిణ): ఇటీవల మరణించిన విజయనగరం జిల్లా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కన్వీనర్ పిన్నింటి కృష్ణ యాదవ్ కుటుంబానికి ఎపి, తెలంగాణ స్టేట్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో స్టేట్ వైడ్ కన్వీనర్లు అందరూ కలిసి సమకూర్చిన రూ. 4 లక్షల 25 వేలు ఆర్థిక సాయంను బుధవారం కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు.విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో బుధవారం స్టేట్ వైడ్ ఉత్తరాంధ్ర కన్వీనర్లు నల్లూరు సూర్యనారాయణ,నొడగల నాయుడు దుంగా శ్రీధర్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ వైడ్ కన్వీనర్ నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ, అభిమానులకు ఎల్లప్పుడూ ఎన్టీఆర్ అండదండలు ఉంటాయన్నారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఫాన్స్ కు ఆర్థిక తోడ్పాటు అందిస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరొక స్టేట్ కన్వీనర్ మన్మధరావు ఇటీవల మరణించారని ఆయన కుటుంబాన్ని కూడా సహకారం అందిస్తున్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం సిటీ వైడ్, గాజువాక ఎన్టీఆర్ ఫ్యాన్స్ నాయకులు నాగిరెడ్డి,కనక రెడ్డి,వరహాలు,సిహెచ్ రాము,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవము

రచన: శ్రీ పల్లి నల్లనయ్య

శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవము
ప్రతి ఏటా జరుగు కార్తీక మహోత్సవము
కోయిలాళ్వార్ తిరుమంజన మారంభము
బ్రహ్మదేవుడిలన జరుపు మహోత్సవము
పద్మసరోవరమున పద్మావతి ప్రత్యక్షము
ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుతో వివాహము
కార్తీక శుక్లపక్ష పంచమి సుముహూర్తము
అష్టదిక్పాలాదులకు బ్రహ్మోత్సవాహ్వానము
లక్ష కుంకుమార్చనలతో అంకురార్పణము
శ్రీలక్ష్మీ స్వపన తిరుమంజన వైభవోపేతము
ఊంజలసేవన తరించు ఆస్థాన మండపము
కనువిందుచేయునీ కలియుగ శ్రీవైకుంఠము

సేనాపతి విశ్వక్సేను ఊరేగింపు ఉత్సవము
తిరుమాడవీధుల నెగురు ఉత్సవ ధ్వజము
చిన శేషుడిపై విహరించు బ్రహ్మాండనివాసిని
భక్తులెల్లరను అనుగ్రహించు రుక్మిణీరమణి
పెద శేషుడిపై నూరేగు సర్వలోక సంచారిణి
హంస వాహనముపై సర్వ మంగళ రూపిణి
ముత్యపుపందిరిన శోభిల్లు తేజ స్వరూపిణి
దీనులెల్లరను బ్రోచు దివ్య మంగళధారిణి
సింహ వాహనముపై సర్వ సంపదరూపిణి
కల్పవృక్షముపై ప్రకాశించే కరుణాప్రదాయిని
హనుమంతుపై దర్శనమిచ్చు జగన్మోహిని
కాంచిన వారినెల్ల ఆశీర్వదించు హేమవర్ణి

పల్లకీ వసంతోత్సవముల మంజులవాణి
గజ వాహనముపై కోటి మన్మధరూపిణి
సర్వభూపాలముపై సర్వజ్ఞానస్వరూపిణి
దాసులెల్లరను కాచు కరుణాకటాక్షధారిణి
బంగారు రథముపై వూరేగే వేదవతీతరుణి
గరుడ వాహనమెక్కిన లోక శోక వినాశిని
సూర్యప్రభ విరజిమ్మే సువర్ణాభరణధారిణి
తిలకించిన వారికెల్ల దీవించు నిత్యకల్యాణి
చంద్రప్రభ నూరేగే సర్వవాంఛ ఫలదాయిని
రథోత్సవ శోభలో శ్రీతిరుచానూరు నివాసిని
అశ్వ వాహనమెక్కిన అభయ ప్రదాయిని
వేడిన వారికెల్ల కాపాడెడి ముక్తిప్రదాయిని
చక్రస్నాన మాచరించు మానవతీశిరోమణి
పంచమీ తీర్థము ప్రసాదించు ధర్మరూపిణి
ధ్వజావరోహణతో స్వస్తిపలుకు శక్తిరూపిణి
పుష్పయాగమున రక్షించెడి భక్తిప్రదాయిని

వైసీపీ ను వీడి తెదేపాలో చేరిన తలగాం నాయకులు

పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి కోండ్రు

భవిష్యత్తులో తెదేపా అధికారంలోకి రావడం ఖాయం

రాజాం : శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో వంగర మండలం తలగాం గ్రామానికి చెందిన 30 వైసీపీ దళిత కుటుంబాలు తెదేపాలో చేరారు.వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కండువాలు వేశారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలకు కుంటిపడిన రాష్ట్రాభివృద్ధి కి నిరసన వ్యక్తం చేస్తూ పార్టీలో చేరినట్లు తెలిపారు.అనంతరం కోండ్రు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రజాకంటకంగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా అస్తవ్యస్తం అయ్యాయన్నారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నరేళ్ళ పాలనలో 70 వేల కోట్లు ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపించారు.విశాఖలో కోట్ల రూపాయల విలువచేసే భూములు వైసీపీ నేతలు మింగేస్తున్నారన్నారు.

రాష్ట్ర సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చెయ్యడం హేయమైన చర్య అన్నారు. వైసీపీ ప్రభుత్వం పతనావస్థకు చేరుకోవడంతో సీఎం జగన్ ఇలాంటి పైసాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు.

వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం.మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారుచేశారని దుయ్యబట్టారు.అడ్డగోలుగా నిత్యావసర ధరలు.ఇసుకమాఫియా.రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్న పదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను.పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించచిందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక.స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం అందక రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తితో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసారన్నారు.జగన్ రెడ్డి ఐటి కంపెనీలు తరిమేసి అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు.ఎస్సీ.ఎస్టీ.బీసీ. మైనార్టీ.కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని ఘాటుగా విమర్శించారు.చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగర మండలం పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన రావు,దూబ ధర్మారావు,గురవాన నారాయణ రావు,మజ్జి గణపతి, బెజ్జిపురపు రవి,ఆవు తిరుపతి, చింతా అప్పల నాయుడు,బి ముకుందా,పి రాంబాబు దళిత వాడకు చెందిన వడ్డి చంటి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విజయభాను సంపాదకీయం

పాక్‌కు ప్రాణసంకటం

అఫ్ఘాన్ శరణార్థులను వెనక్కు పంపించివేసే ప్రక్రియ ఇలా మొదలైందో లేదో, పాకిస్థాన్ మీద ఒక భయంకరమైన ఉగ్రదాడి జరిగింది. పంజాబ్ ప్రావిన్సులోని మియన్‌వాలి వైమానికస్థావరంమీద తెల్లవారుజామునే జరిగిన ఆ దాడిలో అనేక యుద్ధవిమానాలు నాశనమైనాయి. కొత్తగా ఉనికిలోకి వచ్చిన తెహ్రీక్%--%ఇ%--%జిహాద్ పాకిస్థాన్ (టీజేపీ) దాడిలో దెబ్బతిన్న విమానాల సంఖ్య పదినుంచి ఇరవై వరకూ ఉండవచ్చునట. ఎయిర్‌ఫోర్స్‌బేస్‌లోని కీలకమైన ప్రాంతాల్లోకి ఉగ్రవాదులు చొచ్చుకుపోకుండా తమ సైనికులు నిరోధించగలిగారని పాకిస్థాన్ ప్రభుత్వం చెప్పుకున్నది కానీ, దాదాపు ఎనిమిదిగంటలపాటు భద్రతాదళాలతో జరిగిన పోరాటంలో ఉగ్రవాదుల మృతదేహాలు ఆ స్థావరంలోని వివిధ ప్రదేశా లకు విస్తరించి ఉండటాన్ని బట్టి ఇది ఎంతో ప్రణాళికాబద్ధంగా జరిగిందన్న విషయం అర్థమవుతున్నది. ఈ ఘటన, భారతదేశంలో చాలామందికి 2016లో ఇటువైపు పంజాబ్‌లోని పఠాన్‌కోట్ వైమానిస్థావరంమీద జరిగిన ఉగ్రఘాతుకాన్ని గుర్తుకు తెచ్చింది. జైష్ ఎ మహ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఆ దాడిలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఆస్తులకు కానీ, యుద్ధ విమానాలకు గానీ ఎటువంటి నష్టమూ వాటిల్లలేదు. ఇక, మియన్‌వాలి దాడితో తెహ్రీక్ ఇ-జిహాద్ పాకిస్థాన్ తనను తాను ఒక బలమైన సంస్థగా రుజువుచేసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వెలుగులోకి వచ్చిన ఆ సంస్థ, మే నెలలో ఒక మిలటరీ కాంపౌండ్‌మీద దాడిచేసి ఏడుగురు సైనికులను చంపివేసిన విషయం తెలిసిందే. అఫ్ఘానిస్థాన్‌తో సరిహద్దులను పంచుకొనే బలూచిస్థాన్‌లో వివిధ వేర్పాటువాద సంస్థలు, ఉగ్రవాద సంస్థలు దారుణాలకు పాల్పడటం జరుగుతున్నదే. కానీ, పాకిస్థాన్ భూభాగంలో ఉగ్రవాదకార్యకలాపాలు నిర్వహిస్తున్న తెహ్రీక్-ఎ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) అనుబంధ సంస్థ అయిన ఈ కొత్త సంస్థ పంజాబ్ ప్రావిన్సువరకూ తన కార్యకలాపాలను విస్తరించగలగడం, ఏకంగా వైమానిక స్థావరం మీదనే దాడిచేయడం ఆశ్చర్యకరమైన పరిణామం. ఈ దాడిలో అది అఫ్ఘానిస్థాన్‌లో అమెరికా గతంలో వదిలిపెట్టిపోయిన ఆయుధాలను విస్తృతంగా వినియోగించిందని వార్తలు వచ్చాయి.

అఫ్ఘానిస్థాన్‌ను ఏలుతున్న తాలిబాన్‌కు టీటీపీతో ఉన్న ఆత్మబంధం తెలిసిందే. అఫ్ఘాన్ శరణార్థులను వెనక్కుపంపేయాలన్న పాకిస్థాన్ నిర్ణయం మీద తాలిబాన్ ఆగ్రహంగా ఉన్న నేపథ్యంలో ఈ దాడి జరిగింది. పాకిస్థాన్‌కు ఒక బలమైన హెచ్చరికగా, మిగతా ప్రపంచం దృష్టికి శరణార్థుల సమస్యను బలంగా తెచ్చేందుకు ఈ దాడి జరిగివుండవచ్చునని అంటున్నారు. అఫ్ఘానిస్థాన్‌ను అమెరికా ఉన్నపళంగా విడిచిపోవడంలో, ఆ దేశం తాలిబాన్ వశం కావడంలో పాకిస్థాన్ పాత్ర తెలిసిందే. అల్లా దయవల్ల తాలిబాన్ తిరిగి అధికారంలోకి వచ్చిందని అప్పటి పాకిస్థాన్ పాలకులు ఎంతో ముచ్చటపడ్డారు. తాను చెప్పినట్టు తాలిబాన్ వింటుందని, తన భౌగోళిక ఆధిపత్యం విస్తరిస్తుందని పాకిస్థాన్ భ్రమపడింది. అనతికాలంలోనే ఆ భ్రమలు తొలగిపోయాయి. పాకిస్థాన్ చేతిలో కీలుబొమ్మకావడానికి, వనరులను దోచిపెట్టడానికి, దాని భౌగోళిక రాజకీయాల్లో పావుగా మారడానికి తాలిబాన్లు అంగీకరించలేదు. తాలిబాన్ రావడంతోనే తిరిగి అనేక ఉగ్రసంస్థలు ఊపిరిపోసుకొని పాకిస్థాన్‌కు ప్రాణసంకటంగా మారాయి. టీటీపీ సహా వివిధ సంస్థల కార్యకలాపాలకు అడ్డుకట్టవేయమని తాలిబాన్‌ను ఎంత ప్రాధేయపడినా ప్రయోజనం లేకపోవడంతో, దానిని కాళ్ళబేరానికి తేవాలంటే తన దేశంలో నివసిస్తున్న పొరుగువారిని వెనక్కునెట్టేయడం ఒక్కటే మార్గమని పాకిస్థాన్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. 17లక్షల మంది ఒక్కసారిగా వచ్చిపడితే అఫ్ఘానిస్థాన్ తట్టుకోలేదు కనుక, తాలిబాన్ ప్రభుత్వం దిగివస్తుందని పాకిస్థాన్ భావించింది. కానీ, తాలిబాన్ ఏ మాత్రం రాజీధోరణి ప్రదర్శించకపోగా పాక్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. అక్టోబర్ మాసాంతానికి శరణార్థులు స్వచ్ఛందంగా తరలిపోయే గడువుముగియడంతో పాక్‌దళాలు మిగతావారిని బలవంతంగా నెట్టివేయడం ఆరంభించారు. నాలుగుదశాబ్దాలుగా పాకిస్థాన్‌కు వలసవచ్చి ఉంటున్న వారిని అంతర్జాతీయ చట్టాలకు, నిబంధనలకు భిన్నంగా దేశంనుంచి కట్టుబట్టలతో గెంటివేయాలన్న ఈ అమానవీయమైన నిర్ణయం పాకిస్థాన్‌లో శాంతికి, ఆర్థిక సుస్థిరతకు దోహదం చేస్తుందో లేదో తెలియదు కానీ, తాలిబాన్‌తో వైరాన్ని మాత్రం మరింత పెంచింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాకిస్థాన్ మరింత ఉగ్రవేడిని అనుభవించాల్సివస్తుందని మియన్‌వాలి దాడి హెచ్చరిస్తున్నది.

తప్పుడు ఆధార్ కార్డులతో మైనర్ వివాహం..!

సిడిపిఓ సువార్త, ఎస్సై రామకృష్ణ సర్వతో చైల్డ్ మ్యారేజ్ కు అడ్డుకట్ట..!

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : నియోజకవర్గంలోని మాకవరపాలెం మండలం జి కోడూరు గ్రామంలో 21 సంవత్సరాలు లోపు ఉన్న అబ్బాయికి పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు పెద్దలు నిర్ణయించారు. పాయకరావుపేట నియోజకవర్గం యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన అమ్మాయి మైనర్ అయినప్పటికీ వివాహం జరిపించేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం స్థానికంగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలకు తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీంతో కొంతమంది చైల్డ్ లైన్ కు, హెల్ప్ లైన్ కు, డైరెక్ట్ గా ఫిర్యాదులు చేశారు. విషయాన్ని తెలుసుకున్న నర్సీపట్నం సిడిపిఓ మేరీ సువార్త, ఎస్ఐ రామకృష్ణకు సమాచారం అందించారు.

గ్రామంలో ఉన్న మహిళా పోలీస్ ఆయేశా అప్రమత్తమయ్యారు. అనంతరం క్షేత్రస్థాయిలో విచారణ చేపడితే తప్పుడు ఆధార్ కార్డుల ద్వారా వయస్సు నిర్ధారణకు పాల్పడ్డారని గుర్తించారు. అనంతరం మరింత లోతుగా సూపర్వైజర్లు రామలక్ష్మి, రమణమ్మ అంగన్వాడీ కార్యకర్తలు మహిళా పోలీసు మాకవరపాలెం పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఎట్టకేలకు మైనర్ వివాహాన్ని అడ్డుకోవడంలో మీరు సఫలీకృతులయ్యారు.

నాలుగేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి ఇంతకుముందు ఎప్పుడైనా జరిగిందా?

పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు..ఏజెన్సీ చరిత్రలో ఈ నాలుగేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి 75 ఏళ్లకు ముందు ఎప్పుడైనా జరిగిందా? అని పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రశ్నించారు. అభివృద్ధి జరుగుతున్నా సరే జరగడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు కళ్ళు తెరిచి చూడాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ఈనెల తొమ్మిదో తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపద్యంలో బుధవారం భాగ్యలక్ష్మితన క్యాంపు కార్యాలయంలోని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్కదాన్ని అమలు చేసి ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని ఇచ్చినటువంటి ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు అత్యధిక స్థాయిలో బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం తమదన్నారు. ఇచ్చిన హామీని ప్రతిదీ నిలబెట్టుకుంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సమ పాలనలో అభివృద్ధి చేస్తున్నటువంటి పార్టీ తమదన్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధికి జీడీపీ తలసరాదాయమే ప్రధానమైన సూచికలని చెప్పారు. జిడిపిలో తెలుగుదేశం ప్రభుత్వంలో 22వ స్థానంలో ఉంటే ఈరోజు మొదటి స్థానానికి తీసుకురావడం, తలసరి ఆదాయంలో 17 స్థానాలు ఉన్న రాష్ట్రాన్ని 9వ స్థానానికి తీసుకు వచ్చిందని విషయాన్ని చాలా ఆనందకరంగా చెబుతున్నామన్నారు. పచ్చ మీడియా, ప్రతిపక్షాలు సంక్షేమం తప్ప అభివృద్ధి చేయలేదన్న చేస్తున్న ప్రచారం అంతా కూడా అవాస్తవమని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రెండు లక్షల 50 వేల ఎంఎస్ ఎంఈలను స్థాపించడం జరిగిందని ఈ పరిశ్రమల స్థాపన ద్వారా 16 లక్షల 50 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో కూడా రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి గారు అన్నారు. విశాఖలో జరిగిన ఇండస్ట్రీస్ సమ్మెట్లో కూడా అనేకమంది పారిశ్రామికవేత్తలను ఒకే వేదిక మీదకు తెచ్చి ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో విశాఖ కేంద్రంగా అనేక పరిశ్రమలు ప్రారంభించేందుకు జగన్మోహన్ రెడ్డి గారు చేసిన కృషి అభినందనీయం అన్నారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో రేషన్ లైజేషన్ విధానం ద్వారా అనేక స్కూల్ మూతపడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. నారాయణ, చైతన్య వంటి సంస్థలను పోషించడం కోసం రేషన్ రేషనలైజేషన్ పేరుతో అనేక ప్రభుత్వ పాఠశాలలు మూసివేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆంగ్ల మాధ్యమం డిజిటల్ విద్య అమలు వంటివి చేపట్టడం విద్యా వ్యవస్థలను సమూల మార్పులు తీసుకొచ్చినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు అన్నారు. 38,059 పాఠశాలలను నాడు నేడు లో భాగంగా అద్భుతంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ బడుల్లో బడుగు బలహీన వర్గాల పిల్లలంతా కూడా ఆంగ్ల మాధ్యమంలో విద్యను విద్యను అభ్యసిస్తున్న విషయాన్ని మనం అంత కళ్లారా చూస్తున్నామన్నారు. ప్రపంచ స్థాయిలో మన ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులంతా పోటీ పడాలని ఉద్దేశంతో బైజుస్ సంస్థతో ఒప్పందం చేసుకొని ఎనిమిదో తరగతి నుంచి ట్యాబులు అందించి విద్యను బోధిస్తున్నట్టు విషయాన్ని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగిందని మన కళ్లముందే మన పాడేరులో రూ.500 కోట్లతో అత్యధిక టెక్నాలజీతో భవనాల నిర్మాణం జరుగుతుందని స్వతంత్రం వచ్చి 75 ఏళ్లలో ఇలాంటి అభివృద్ధి చూడలేదన్నారు. ఇంత జరుగుతున్నా సరే అభివృద్ధి జరగడం లేదని అసత్య ప్రచారాన్ని నిజం చేసేందుకు పదేపదే ప్రచారం చేయడం ద్వారా ప్రజల నుంచి వైసీపీని దూరం చేయాలని తెలియజేసిన జనసేన ప్రయత్నిస్తున్నాయన్నారు.

గత ప్రభుత్వంలో ఏం మేలు జరిగింది? అన్న విషయాలు పై ప్రజలకు అవగాహన పరుస్తామన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం ఎలా చేపట్టబోతున్న విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ పసుపుల సత్యనారాయణ, సర్పంచులు వంతల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, బసవన్న దొర, ఎంపిటిసిలు గిడ్డి విజయలక్ష్మి, లకే రామకృష్ణ పాత్రుడు , దూసూరి సన్యాసిరావు, నాయకులు గల్లేలు లింగమూర్తి, దశమూర్తి, కూడా సుశీల, సచివాలయ కన్వీనర్లు వంతల నరేష్ , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సమయం

మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయులుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

పంచాంగం

ఏకాదశి ఉ. 9.32
ఉత్తర రా. 9.48 వర్జ్యం లేదు
గురువారం
09-11-2023

a **మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్య వేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

స్వామి కన్నా నామమే మిన్న

సంకీర్తన

అయోధ్యా నగరంలో శ్రీరామచంద్ర భగవానుడు రాజ దర్బారులో విరాజిల్లుతున్నాడు. దేవర్షి నారదుడు, విశ్వా మిత్రుడు, వశిష్ఠాది మహర్షులెందరో ఉన్న ఆ సభలో ఒక ధార్మిక విషయం మీద చర్చ కొనసాగుతోంది. ఉన్నట్టుండి నారద మహర్షిభగవంతుడు గొప్పవాడా? భగవన్నామం గొప్పదా? అన్న సమస్యను లేవనెత్తాడు. దానిపై అక్కడ వాగ్వివాదం చెలరేగింది. కాలం గడుస్తున్నదే గాని ఋషి గణం ఒక నిర్ణయానికి రాలేకపోయారు. అదే సమయంలో హనుమంతుడు ఆ సభలోకి అడుగుపెట్టాడు. అతన్ని చూడగానే దేవర్షి మదిలో ఓ ఆలోచన మెరిసింది. వెంటనే ఆయన వాయు పుత్రుని వద్దకెళ్ళి, మహావీరా! ఇప్పుడు నీవు శ్రీరామునితోబాటు ఋషి వర్యులందరికీ నమస్కరించు. ఒక్క విశ్వామిత్రునికి మాత్రం నమస్కరించవద్దు. కారణం తర్వాత చెబుతాను అన్నాడు. నారదుని మాట కాదనలేక ఆయన చెప్పినట్టు చేశాడు హనుమ. విశ్వామిత్ర మహర్షి మనస్సు చివుక్కుమంది. అది కనిపెట్టిన నారదుడు ఒక్క అంగలో విశ్వామిత్రుని చెంత చేరి, మహర్షీ! హనుమంతునికి ఎంత గర్వమో చూశారా? నిండు సభలో మీకు తప్ప అందరికీ నమస్కరించాడు. మీరు తక్షణం అతడిని శిక్షింపజేయాలి! అన్నాడు.

దాంతో విశ్వామిత్రుడు అగ్నిహోత్రుడయ్యాడు.

ఆయన శ్రీరాముని సమీపించి, రాజా! నీకళ్ళెదుటే ఆంజనేయుడు నన్ను ఘోరంగా అవమానించాడు. కనుక రేపు సూర్యుడు అస్తమించే లోగా నీ చేతులతో అతనికి మరణదండన విధించాలి! అని ఆజ్ఞాపించాడు. శ్రీరాముడు నిశ్చేష్టుడయ్యాడు... అనన్య భక్తుడైన మారుతికి మరణదండన విధించడమా?... ఇది తనకు సాధ్యమయ్యే పనేనా... ఏమిటీ సంకట పరిస్థితి?... చాలాసేపు మధనపడి చివరకు గురువాజ్ఞ పాటించక తప్పదని నిర్ణయించుకున్నాడాయన. ఈ విషయం కొద్దిసేపట్లోనే నగరమంతా వ్యాపించింది. హనుమంతునికి మహాదుఃఖం కలిగింది. నారదుని చూస్తూ దేవర్షీ! మీరు చెప్పినట్టు చేసినందుకు ఇదా ఫలితం? భగవానుడు రేపు నన్ను వధిస్తాడు. ఇప్పుడు నేనేం చెయ్యాలి? అన్నాడు రుద్ధమైన కంఠంతో. అప్పుడు నారదుడు హనుమంతా! భయపడకు.

రేపు బ్రహ్మ ముహూర్తంలో సరయూ నదిలో స్నానంచేసి, చేతులు జోడించి శ్రీరామ జయ రామ జయ జయ రామ అని జపించు. విశ్వాస పూర్వకంగా చెబుతున్నాను. నీకెటువంటి ప్రమాదం జరగదు! అని అభయమిచ్చాడు. మరునాడు సూర్యోదయానికి పూర్వమే హనుమంతుడు సరయూ నదీ తీరానికి వచ్చాడు. స్నానమాచరించి నారద మహర్షి చెప్పిన విధంగా రామనామాన్ని జపించసాగాడు. జరగబోయే సంఘటన తిలకించడానికి మహర్షులతోబాటు అశేష జనం అక్కడికి వచ్చారు. శ్రీరాముడు హనుమంతునికి కొంత దూరంలో నిలబడి, కరుణార్ద్ర దృష్టితో చూస్తూ, అనిచ్ఛాపూర్వకంగానే అతడిపై బాణాలను వర్షింప సాగాడు. అలా సూర్యాస్తమయం వరకూ శ్రీరాముడు బాణాలు వర్షింపజేస్తున్నా ఏ ఒక్కటీ శ్రీ రామనామం జపిస్తున్న మారుతిని బాధించలేకపోయింది. కుంభకర్ణాది మహారాక్షసులను వధించడంలో ఉపయోగించిన భయంకరాస్త్రాలు కూడా నిరుపయోగమయ్యాయి.

ఇలా కాదని శ్రీరామ భగవానుడు బ్రహ్మాస్త్రాన్ని ఎత్తాడు. హనుమ చిరునవ్వుతో శ్రీరాముని చూస్తూ ఆత్మసమర్పణ చేసి, పూర్ణావంతో ఆయన నామాన్ని జపిస్తూ స్థిరచిత్తంతో నిలబడి పోయాడు. పరిస్థితి గమనించిన నారదుడు విశ్వామిత్రుని చూస్తూ, మహర్షీ! ఇక మీరు మారుతిపై కోపాన్ని ఉపసంహరించుకొని బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని నివారించండి. ఇప్పటికే శ్రీరాముడు అలసి పోయి ఉన్నాడు. ఇక్కడున్న అశేష జనవాహినితో పాటు మీరుకూడా శ్రీరామ నామ మహిమను ప్రత్యక్షంగా చూశారు కదా! అన్నాడు చిరుదర హాసంతో. భగవంతుని కంటే భగవన్నామమే మిన్న అయి నదని విశ్వామిత్రునితోపాటు అక్కడున్న యామన్మందికీ అర్థమైంది. అది నిరూపించడానికే నారదుడీ గొడవను సృష్టించాడని తేట తెల్లమైంది... విశ్వామిత్రుడు శ్రీరాముని చేత బ్రహ్మాస్త్ర ప్రయోగాన్ని విరమింపజేశాడు. ఆనందంతో వచ్చి వాయుపుత్రుడు తన ప్రభువు చరణకమలాలపై వ్రాలిపోయాడు. పిమ్మట విశ్వామిత్రునికి ప్రణమిల్లాడు. ప్రసన్న వదనంతో విశ్వామిత్ర మహర్షి హనుమను ఆశీర్వదించి- సంపూర్ణ శ్రద్ధాభక్తులతో శ్రీరామనామాన్ని జపించేవారికి సర్వపాపాలు హరించబడతాయనీ, సకల శుభాలు కలుగుతాయని ప్రవచించాడు. అందుకే అడుగడుగునా ఈ కలియుగంలో పాపా రాశులే కనబడుతున్నా సరే శ్రీరామ నామాన్ని జపిస్తే చాలు ఆ పాపరాశులు మనలను అంటవు. నిరంతరమూ రామనామంతో మనసు, తనువు పులకించేలా జపం చేయగలగాలి. సరే ఎపుడైనా భగవంతుని నామాన్ని మాత్రం వదలరాదు.

కార్మికుల న్యాయమైన డిమాండ్ల ను పరిష్కారం చేయాలి

దీసరి గంగరాజు జెట్పీటీసి, అనంతగిరి,

అనంతగిరి,విజయభాను న్యూస్ అనంతగిరి, మండలం బొర్ర గృహాలు వద్ద అల్లూరి సీతారామరాజు జిల్లా టూరిజం కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని ఈ నెల 11నుండి జరిగే కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని టూరిజం కార్మికుల రాష్ట్ర సహాయ కార్యదర్శి వంతల.బాబురావు అధ్యక్షతన స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం జరిగింది సమావేశానికి హాజరైన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు ఈ సందర్భంగా జడ్పిటిసి దీసరి గంగరాజు టూరిజం కార్మికులకు మద్దత్తుగా మాట్లాడుతూ టూరిజం కార్మికులను పర్మినెంట్ చేయాలి గత్తర చేసుకొన్న 10-10-2010 సం.లో టూరిజం కార్పొరేషన్ యాజమాన్యం చేసిన ఒప్పందం అమలు చేయాలి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరికి హెచ్.ఆర్.పాలసీని అమలు చేయాలి డైలీవేజ్ కార్మికులందరిని అప్కాస్ లో కలపాలి కార్పొరేషన్ లో పనిచేసిన కార్మికులందరికీ గ్రాడ్యూటీ అమలు చేయాలని బొర్ర కేవ్స్ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గృహాలు బొర్ర గృహాలుని గిరిజనులు కనిపెట్టి కాగడల సహకారంతో టూరిస్టులను 10 తీసుకొని గృహాలు చూపించే వారు.అక్కడ వచ్చిన ఆదాయంతో జీతాల రూపంలో ఉపాధి పొందేవారు 1990 సంవత్సరాల మధ్య కాలంలో టూరిజం మంత్రి గీతారెడ్డి గారి హయాంలో టూరిజం బొర్ర గృహాలును స్వదినం చేసుకొని టూరిజం

శాఖ ద్వార కార్మికులను విధుల్లో కొనసాగిస్తున్నారు. బొర్ర కేవ్స్ లో 40 మంది కార్మికులు అనంతగిరిలో 2007 నుండి టూరిజం హరిత రిసార్ట్స్ 46 మంది కార్మికులు తైడ జంగిల్ బెల్స్ లో 26 మంది

అరకులోయ మండలం మయూరిలో 71 మంది కార్మికులు యాత్రనివాస్ లో 61మంది కార్మికులు చింతపల్లిలో లంభసింగి 20 మంది కార్మికులు మొత్తం 263 మంది కాంట్రాక్ట్ ఆప్కాస్ ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ వివిధ బాగల్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు కాంట్రాక్ట్ కార్మికులకు 21000 ఆప్కాస్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు 13000 డైలీవేజ్ కార్మికులకు 12700 చాలీచాలని వేతనాలతో జీవనోపాధి సాగిస్తున్నారు టూరిజం శాఖ కోట్లాది రూపాయలు లాభపడుతు కార్మికుల పర్మినెంట్ చేయకుండా కార్మికుల శ్రమను దోసుకొంటుంది. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె

ఈ కార్యక్రమంలో బొర్ర సర్పంచ్ జన్ని.అప్పారావు,సిఐటియు కార్యదర్శి టోకురు సర్పంచ్ కిల్లో.మోస్య టూరిజం కార్మికుల రాష్ట్ర అధ్యక్షుడు పి.గంగరాజు,బొర్ర ఎంపిటిసి కె.అరుణ,నవీన్, బ్రొ అధ్యక్షుడు ఆర్.రవి టూరిజం కార్మికుల జిల్లా అధ్యక్షుడు ఆర్.అర్.వి.నర్సింహులు (రాజు) జనరల్ సెక్రటరి వి.అంజాలీరావు, డి.బుద్దురాజు అడ్వకేట్ ఎస్.రాంబాబు,సమత ప్రతినిధి సత్తిష్ టూరిజం కార్మికులు పాల్గొన్నారు

నిరుద్యోగులను వైసిపి మోసం చేసింది

స్పెషల్ డీ ఎస్ సి నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలి

ప్రభుత్వానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్

అరకు : నియోజకవర్గం లోని ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు కిల్లో బలరాం అధ్యక్షతన విలేకర్ల సమావేశం జరిగింది ఈ సమావేశానికి హాజరై న అరకు ఇంచార్జి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని వైసిపి ప్రభుత్వ పదవికాలం ముగియడానికి 5 నెలలు మిగిలి ఉందని డీ ఏసీ నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారు అని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేది ఎప్పుడు అని వైసిపి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్ సి, ఎస్ టి బ్యాక్లక్ పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చెయ్యడంలో జగన్ ప్రభుత్వం విఫలం అవ్విందని ప్రజలను నిరుద్యోగులను మోసం చేసేందుకు ఎన్నికల ముందు నోటిఫికేషన్ ఇస్తారని ఇది ప్రజలు, నిరుద్యోగులు గమనించాలని అన్నారు ప్రతీ ఏటా జగన్ ఇచ్చే జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని జగన్ ప్రభుత్వాని ప్రశ్నించారు ప్రజలకు మేలు జరగాలన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్న తెలుగుదేశం పార్టీకె సాధ్యం అని వైసిపి దుర్మార్గ పాలనపై ప్రజల్లో చర్చ జరుగుతుంది అని రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అని నిరుద్యోగ సమస్యలపై నిరుద్యోగులు ఎక్కడిక్కడ ప్రభుత్వానికి నిలదీయ్యాలని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పిలుపు ఇచ్చారు అనంతరం భాష వాలెంటర్స్, భాష వాలెంటర్స్ సమస్యల పరిష్కరించడానికి కృషి చెయ్యాలి అని వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో బలరాం, ప్రధాన కార్యదర్శి



కొంతేరి జగత్రాయ్, అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, అరకు నియోజకవర్గం ఎస్ టి సెల్ అధ్యక్షులు శశిభూషన్ నాయుడు, వానభసింగి సర్పంచ్ వి లక్ష్మణ్, కిలగడ సర్పంచ్ శివ శంకర్ , దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి,మహిళా నియోజకవర్గం ఉపాధ్యక్షులు కిల్లో సన్యాసమ్మ, మాజీ సర్పంచ్ వంతల రామస్వామి,మజ్జి సీతారాం,సీనియర్ నాయకులు కిరసాని లైకోన్, నైకం శంకర్, రఘుపతి పాడల్,యూనిట్ ఇంచార్జులు సమర్ల బాబుజి, కిల్లో లైకోన్, కిముడు రాందాస్, మండి భీమన్న, చెండా బాబుజి, బోడగాయేతు గోపాల్,అరకు ఎస్ టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చప్పాలి శంకర్ బూత్ ఇంచార్జులు చెండా గోపాల్,పాంగి కామేష్, సూర్య,వెంకట్,నగేష్,వంతల దొన్ను, భగీరధి,కామేష్,దేవేంద్రుడు, పాంగి పుండరి కక్షుడు, అనిల్,తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రాజాం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఈనెల 9 నుంచి నియోజకవర్గం మొత్తం పంచాయతీలు వారీగా ప్రారంభం కానుందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. బుధవార రాజాంలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో రాజాం మున్సిపాల్టీకి చెందిన వైఎస్ఆర్సీపీ నేతలతో సమీక్షించారు. రాజాం మున్సిపాల్టీ పరిధిలో సత్యన్నారాయణపురం సచివాలయంతో పాటు రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల్లో ఒక్కో సచివాలయంలో ఈకార్యక్రమం జరుగనుందని అన్నారు. ఆయా గ్రామ సచివాలయాలు వద్ద సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణలు, రాత్రి గ్రామ పెద్దలతో సహపంక్తి భోజనాలు, బస, మరుసటిరోజు ఉదయం 8 గంటలకు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గ్రామ సచివాలయాల కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని వివరించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పొట్నూరు లక్ష్మణరావు, దూబ గోపాలం, సత్యన్నారాయణ, నల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మల్లాడి వ్యవహార శైలి పై మత్స్యకారులు తీవ్ర విమర్శలు. ?

లోపల ఒకటి బయట మరొకటి మాజీమంత్రి డ్రామాలు !

యానం విజయభాను నవంబర్ 8. : కేంద్రపాలిత ప్రాంతమైన యానంలోని మత్స్యకారులకు ఒంజిసి సంస్థ ద్వారా చెల్లించవలసిన నష్టపరిహారం విషయంలో మాజీ మంత్రి మల్లాడి వ్యవహరిస్తున్న తీరుపై మత్స్యకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మత్స్యకారులకు చెల్లించవలసిన ఓ ఎన్ జి సి నష్టపరిహారం విషయంలో యానం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పరిపాలన అధికారి కార్యాలయం ఎదుట దర్యాలతిప్ప మత్స్యకార సొసైటీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు మల్లాడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఒక్క రోజు నిరాహార దీక్ష చేపడితే ఆ దీక్షకు ఏ గ్రామం నుండి మత్స్యకారులు వెళ్లవద్దని ఉక్కుమ్ జారీ చేసిన మాజీ మంత్రి మంగళవారం పరిపాలనాద్ గారి కార్యాలయం ఎదుట కొందరు మత్యకారులతో ఆందోళన చేపట్టడం హాస్యాస్పదంగా ఉందని మత్స్యకారులు తీవ్ర విమర్శలు చేశారు పరిపాలన అధికారి కార్యాలయంలో పరిపాలన అధికారి మునిస్వామి యానం ఎస్పి రఘునాయగన్ మత్స్ శాఖ ఏడి దడాల దొంతయ్య లతో వేరువేరుగా సమావేశమయ్యి మత్స్యకారులకు నష్టపరిహార్ విషయంలో తాను చెప్పింది చేయాలని ఎవరికైనా నష్టి పరిహారం చెల్లిస్తే సిబిఐ కేసులలో వచ్చే అవకాశం ఉందని ఆ విషయంలో నేను ఏమి చేయలేనని పరిహారం నేను చెప్పిన వారికే వేయాలని ఉకుం జారీ చేసినట్లుగా తెలిసింది అందరికీ ఇవ్వవలసిన అవసరం లేదని దీనిపై పుదుచ్చేరి ఆ ఆన్లైన్ జరుగుతుంది అధికారులతో చర్చించానని ఇందులో మీరు నేను చెప్పింది చేయలేని మత్స్యశాఖ ఏడికి చెప్పినట్లు తెలిసింది పరిపాలన అధికారి మునుస్వామికి యానం ఎస్పీ రఘునాయిగానకు మున్సిపల్ కమిషనర్ అరుణ్ ప్రకాశం లకు యానంలో నూతనంగా వచ్చే నూతన పేకాట కలబ్బులకు ఎటువంటి అనుమతులు ఇవ్వబద్దని హుకుం జారీ చేసినట్లు తెలిసింది.

కన్నబాబును కలసిన స్థానిక పత్రికల ప్రతినిధులు

కాకినాడ:కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబును స్థానిక దినపత్రికల ప్రతినిధులు రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో గౌరవప్రదంగా కలసారు.ఈ సందర్భంగా కన్నబాబుకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. కన్నబాబు మాట్లాడుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలియచేయడంలో స్థానిక పత్రికల పాత్ర అమోఘం అని కితాబిచ్చారు. రాబోయే ఎన్నికలు పేదవాడికి, పెత్తందారుల మధ్య జరుగుతుంది అని ఈ విషయం ప్రజలలోకి తీసుకుని వెళ్ళే బాధ్యతలో స్థానిక దినపత్రికలు చొరవ చూపాలని పిలుపు నిచ్చారు.

అదేవిధంగా అర్హులైన స్థానం దినపత్రికల జర్నలిస్టులందరికి ప్రభుత్వం ఇస్తున్న ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నబాబును ఆకేళ్ళ శ్రీనివాస్, బి.సుకుమార్, బిందాన సురేష్,మంతేన వర్మ, బి.రమేష్,రామ్ జీ ,కోన చిన్ని,వేణుబాబు, వి.ప్రకాష్ తదితరులు కలిసారు.

సిద్ధాంతాలు లేని పార్టీలను తిరస్కరించాలి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్..జి.మాడుగుల. సిద్ధాంతాలు, విలువలు లేని పార్టీలను, రాజకీయ నాయకులను 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా తిరస్కరించాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. వారి స్వప్రయోజనాల కోసం సిద్ధాంతాలను పక్కనపెట్టి జత కడుతున్న నాయకులు, పార్టీల ఆలోచన విధానాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని చెప్పారు. జి.మాడుగుల మండలం బొయితిలి గ్రామ సచివాలయం పరిధిలోని కిల్లంకోట పంచాయతీ చెలకపనస, కిల్లంకోట, బంధవీధి, కప్పలు, కోడిమామిడి, కురిడేలు గ్రామాలలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరై 245 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ నాలుగేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో గడపగడపకూ అందించిన ఆర్థిక సాయం గణాంకాలతో సహా వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గారిని తిరిగి ఆశీర్వదించాలని కోరారు. పేదల అభివృద్ధిని సంక్షేమాన్ని కోరుకునే నాయకున్ని ఓడించడం కోసం దుష్టశక్తులు ఏకమవుతున్నాయని ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి దుయ్యబట్టారు. ఓ సిద్ధాంతం కోసమో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే ఎన్నికల్లో కలిసిన పార్టీలను చూశామని పేదల పక్షాన నిలబడే జగన్మోహన్ రెడ్డి గారిని ఓడించడం కోసం ఈ రోజు తెలుగుదేశం పార్టీ జనసేన కలుస్తున్నాయని ఆమె విమర్శించారు. పేదలు పెత్తందారుల మధ్య ఈరోజు యుద్ధం జరుగుతుందని అన్నారు. అందుకే పేదల పక్షపాతి అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని గెలిపించేందుకు మనమంతా ఆయనకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా పథకాలు సరిగా అందుతున్నాయా? లేదా? అని ఒక శాసనసభ్యులు గాని ప్రజాప్రతినిధులు గాని ఇప్పటివరకు గడపగడపకూ వచ్చిన సందర్భాలు ఏనాడైనా చూసామా అని నిలదీశారు. ప్రజల ఎన్నుకున్న నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి గారు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో మేమంతా

ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకోవడం ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి అద్భుత పాలన సాగడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులుబుటారి ముత్యాలమ్మ, లస్సంగి మల్లన్న, వైస్ సర్పంచ్ వరలక్ష్మి, వైఎస్ఆర్సిపి నాయకులు బుటారి శంకర్రావు, మాజీ సర్పంచ్ ప్రసాద్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ మత్స్యరాస గాయత్రి, వైఎస్ఆర్సిపి నాయకులు ఎండ్రపల్లి అప్పారావు, వార్డు మెంబర్ బుటారి వెంకట్రావు, జెసిఎస్ మండల కన్వీనర్ లంకెల కళ్యాణ్, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, సర్పంచ్ కొండబాబు, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సురభంగి రామకృష్ణ, ఎంపీటీసీలు పి.లక్ష్మి, గబ్బాడి సన్యాసి దొర, కూడా చిన్నారావు, ఎం విజయ కుమారి, సచివాలయ కన్వీనర్లు బుటారి భగవాన్ రాజు, వి రమణ బాబు, వి సూర్య ప్రకాష్, వి రమణ రావు, ఎం శ్రీనివాస నాయుడు, కె సోంబాబు, మునుగూరు బాలన్న, వార్డు మెంబర్లు వెంకటరమణ, సుబ్బారావు, గృహ సారధులు బుటారి సుబ్బారావు, వాడేలి లక్ష్మి, కొలపరి చంద్రకళ, సీనియర్ నాయకులు మసాడి గంగరాజు, పాంగి చిట్టిబాబు, వంతల కృష్ణారావు, పోతురాజు నాగరాజు, మసాడి బాలన్న, అంగనేని వెంకటరమణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్' ట్రయల్ రన్ విజయవంతం

ముంబయి: భారతీయ రైల్వే నూతనంగా ప్రవేశపెట్టబోతోన్న 'వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్' ట్రయల్ రన్ విజయవంతమైంది. ముంబయి నుంచి బయలుదేరిన రైలు ఎలాంటి ఆటంకాలు లేకుండా అహ్మదాబాద్ చేరుకుందని అధికారులు ప్రకటించారు. ఈ ట్రయల్ రన్‌కు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. పలువురు రైల్వే ప్రయాణికులు దానిని ఆసక్తిగా తిలకించారు. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో పూర్తిగా ఎయిర్ కండిషన్డ్ బోగీలతో కూడిన వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. వాటి తరహాలోనే 'వందే సాధారణ్ ఎక్స్‌ప్రెస్'లను రూపొందించారు. కాకపోతే ఇవి పూర్తిగా నాన్ ఏసీ బోగీలను కలిగి ఉంటాయి. మొత్తం 22 కోచ్‌లతో కూడిన ఈ నూతన రైళ్లలో స్లీపర్, జనరల్ క్లాసులు ఉంటాయని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీటిలో సీసీటీవీ కెమెరాలు అమర్చారు. పొంచి ఉన్న ప్రమాదాల గురించి ముందుగానే అప్రమత్తం చేసేందుకు భద్రతా సెన్సార్లను ఏర్పాటు చేశారు. వందే సాధారణ్ రైళ్లకు రెండు చివరల ఇంజిన్లు ఉంటాయి. సిగ్నలింగ్, ట్రాక్‌ల వీలును బట్టి వాటిని వినియోగిస్తారు. సుమారు 1800 మంది ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యవంతంగా ప్రయాణం చేయొచ్చు. గరిష్ఠ వేగం 130 కిలోమీటర్లు కావడంతో 500 కిలోమీటర్లకు పైగా ఉండే మార్గాల్లో ప్రయాణ సమయం ఆదా అవుతుంది. దేశంలోని పలు ప్రముఖ నగరాల గుండా ఈ వందే సాధారణ్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. ముంబయి-న్యూదిల్లీ, పట్నా-న్యూదిల్లీ, హావ్ డా-న్యూదిల్లీ, హైదరాబాద్-న్యూదిల్లీ, ఎర్నాకులం-గువాహటి మార్గాల్లో వాటిని ప్రవేశపెట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దశలవారీగా ఈ సర్వీసులను పెంచేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలనే లక్ష్యంతో 'వందే సాధారణ్' రైళ్లు రూపుదిద్దుకున్నాయి.

వచ్చే ఎన్నికలు పేదవాడికి పెత్తందారులకి మధ్య జరిగేవి.... ఎమ్మెల్యే కన్నబాబు

కన్నబాబును కలసిన స్థానిక పత్రికల ప్రతినిధులు....

జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇండ్ల స్థలం కేటాయించడం పట్ల హర్షం... ప్రెస్ క్లబ్ ఆఫ్ కోకనడ అధ్యక్షులు బిందాన

కాకినాడ రూరల్ ... :కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబును స్థానిక దినపత్రికల ప్రతినిధులు రాయవరపు ప్రభాకర్ ప్రెస్ క్లబ్ ఆఫ్ కోకనాడ అధ్యక్షులు బిందాన సురేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా కన్నబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అభివృద్ధి, సంక్షేమ పథకాలు తెలియచేయడంలో ఒక వారిదిగా స్థానిక పత్రికల పాత్ర అమోఘం అన్నారు. రాబోయే ఎన్నికలు పేదవాడికి, పెత్తందారుల మధ్య జరుగుతుంది అని పేద జర్నలిస్టు పక్షాన నిలబడేది జగన్ పెత్తందారుల పక్షాన నిలబడేది చంద్రబాబు అని గుర్తు చేశారు .ఈ విషయం ప్రజలలోకి తీసుకుని వెళ్ళే బాధ్యతలో స్థానిక దినపత్రికలు చొరవ చూపాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా అర్హులైన దినపత్రికల జర్నలిస్టులందరికి ప్రభుత్వం ఇస్తున్న ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఆఫ్ కోకనాడ అధ్యక్షుడు బిందాన సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయించడం పట్ల ఎమ్మెల్యే కన్నబాబు కృషి మరువలేనిది అని హర్షం వ్యక్తం చేశారు. ఇవ్వడం కన్నబాబును ఆకేళ్ళ శ్రీనివాస్, బి.సుకుమార్, ,మంతేన వర్మ, బి.రమేష్,రామ్ జీ , కోన చిన్ని,వేణుబాబు, వి.ప్రకాష్, రమేష్ తదితరులు కలిసారు.

బరువు తగ్గించే రాగి అంబలితో ఎన్నో లాభాలు..!

ధాన్యపు గింజలైన రాగుల్లో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే రాగులతో తయారు చేసే అంబలిని తాగడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రధానంగా బరువు తగ్గుతారు. ఇంకా చాలా లాభాలే ఉన్నాయి. ఈ క్రమంలో రాగి అంబలిని ఎలా తయారు చేయాలో, దాంతో మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.



రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టాలి. అనంతరం వాటిని శుభ్రమైన వస్త్రంలో కట్టి మళ్లీ కొన్ని గంటల పాటు ఉంచితే అవి మొలకెత్తుతాయి. కొన్ని సార్లు రాగులు మొలకెత్తడం ఆలస్యం కూడా అవచ్చు. అయినా కొంత సేపు నిరీక్షించి మొలకెత్తిన రాగులను సేకరించాలి. వాటిని బాగా ఎండబెట్టి దంచి పొడి చేయాలి. ఆ పొడిని కొంత నీటిలో వేసి బాగా ఉడికించాలి. దీంతో జావ తయారవుతుంది. ఇందులో అవసరం అయితే జీడిపప్పు, పల్లీలు, కిస్మిస్, తేనె వంటివి కలుపుకోవచ్చు. లేదంటే ఉప్పు, కారం కూడా కలపవచ్చు. అలా కలుపగా వచ్చేదే రాగి అంబలి. దీన్ని నిత్యం తాగితే మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.

1. రాగి అంబలి శరీరానికి మంచి బలాన్ని ఇస్తుంది. రోజంతా శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు రాగి అంబలి ద్వారా అందుతాయి. దీంతో ఎక్కువ సేపు పనిచేయవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉంటుంది.

2. ఎదిగే పిల్లలకు దీనిని ఇవ్వడం వల్ల శక్తివంతంగా తయారవుతారు. చదువుల్లో బాగా ప్రతిభను కనబరుస్తారు. మెదడు చురుగ్గా ఉంటుంది.

3. రాగి అంబలికి చలువ చేసే గుణం ఉంది. దీంతో శరీరంలో ఉండే అధిక వేడిని తగ్గించుకోవచ్చు.

4. ఒక గ్లాస్ రాగి అంబలి తాగినా చాలా సేపు ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం ఎక్కువగా తినాలనిపించదు. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. స్థూలకాయం ఉన్న వారు రాగి అంబలి తాగితే వేగంగా బరువు తగ్గవచ్చు.

5. ప్రతి రోజూ ఉదయం చేసే సాధారణ అల్పాహారానికి బదులుగా రాగి అంబలి తాగితే దాంతో మనం రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. శారీరక ద ృఢత్వం చేకూరుతుంది.

6. బీపీ, షుగర్ నియంత్రణలోకి వస్తాయి. రక్తస్రావం జరుగుతున్న వారికి రాగి అంబలి తాగిస్తే స్రావం ఆగిపోతుంది.

7. రాగి అంబలిని నిత్యం తాగుతుంటే పురుషుల్లో వీర్యం వ ృద్ధి చెందుతుంది.

అనారోగ్య సమస్యలను మటుమాయం చేసే నువ్వుల నూనె...

ఇప్పుడంటే అన్నీ రిఫైన్డ్ నూనెలు వచ్చాయి కానీ ఒకప్పుడు మన వాళ్లు గానుగల్లో ఆడించిన నూనెలనే ఎక్కువగా వాడేవారు. అలాంటి నూనెల్లో నువ్వుల నూనె కూడా ఒకటి. తెల్లనివి, నల్లనివి అని రెండు రకాలుగా ఈ నువ్వులు ఉంటాయి. వీటి నుంచి తీసే నూనెలో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్ ఇ, కాల్షియం, జింక్, ఐరన్, థయామిన్, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో మనకు పుష్కలంగా లభిస్తాయి. ఈ క్రమంలో నువ్వుల నూనెను నిత్యం మన ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. నువ్వుల నూనెలో విటమిన్ ఇ, బిలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని సంరక్షించడమే కాదు, అన్ని రకాల చర్మ సమస్యలను దూరం చేస్తాయి. నువ్వుల నూనెను తరచూ వాడడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది. చర్మం మ ృదువుగా మారుతుంది.

2. నిత్యం స్నానం చేసే ముందు చిన్న పిల్లలకు నువ్వుల నూనెతో మర్దనా చేస్తే వారి శరీరం బాగా ఎదుగుతుంది. మెదడు పదునుగా మారుతుంది. చిన్నారుల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఈ నూనెలో ఉండే పోషకాలన్నీ పిల్లలకు లభిస్తాయి. అయితే పెద్దలు కూడా స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దనా చేసుకోవచ్చు.

3. నువ్వుల నూనెలో ఒమెగా-3,6 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తాయి.

4. కాపర్, ఇతర పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో ఉంటాయి. దీంతో ఇవి కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

కొద్దిగా నువ్వుల నూనెను తీసుకుని కొంచెం వేడి చేసి మోకాళ్లపై రాసుకుంటే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

5. పైన చెప్పిన విధంగా నువ్వుల నూనెను శరీరంపై కొవ్వు ఉన్న ప్రాంతాల్లో రాస్తే అధికంగా ఉన్న కొవ్వు కరిగిపోతుంది.

6. నువ్వుల నూనెలో ఉండే పోషకాలు ఎముకలకు ద ృఢత్వాన్ని ఇస్తాయి. రక్తనాళాలను శు భ్రం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి.

7. మధుమేహ వ్యాధి గ్రస్తులు నిత్యం 2 టేబుల్ స్పూన్ల మోతాదులో నువ్వుల నూనెను ఏవిధంగానైనా తీసుకుంటే వారి శరీరంలోని రక్తంలో ఉండే చక్కెర స్థాయిలు తగ్గుముఖం పడతాయి. దీని వల్ల షుగర్ నియంత్రణలో ఉంటుంది.

8. నువ్వుల నూనెతో తలకు మర్దనా చేస్తే జుట్టు బాగా పెరుగుతుంది. వెంట్రుకలు రాలడం తగ్గుతుంది. చుండ్రు సమస్య పోతుంది.

చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

ఆహారంతో ఆరోగ్యం

ఆహారంలో ప్రొటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి.

దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది.

అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ఆహారాన్ని తీసుకోవడంలోనూ సమయపాలన తప్పనిసరి.

మహిమాన్వితం.. శివగంగ ఆలయం

పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాదుతేమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివ ృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ అల యం దినదినాభివ ృద్ధి చెందుతూ..భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. ఈకోవెల 6తేదీ నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. - మహేశ్వరం

కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడేస్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమ ృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికరి?కేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశిపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిషఠించారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

చరిత్రకు నిలువుటద్దం గడికోట

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అదుతేంగా నిర్మించారు.

మహత్యం..త్రివ ృక్షం...:

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివ ృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవ ృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

శివగంగకు దారి ఇలా..:

ఆలయం హైదరాబాద్ నుంచి 25 కిలో మీటర్లు దూరంలో ఉంటుంది. ఫలక్‌నుమా, మిధాని, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ డిపోల నుంచి బస్సు సౌకర్యం ఉంది. జూబ్లీబస్ స్టేషన్ నుంచి మహేశ్వరానికి 253/ 90కె, చార్మినార్ నుంచి 253 ఎం, 253 కె, 253 టి, 253 హెచ్, సికింద్రాబాద్ నుంచి 8ఎ/ 253ఎం. జూబ్లీహిల్స్ నుంచి 253 ఎం, బస్సులు ఎక్కాలి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఔటర్‌రింగ్ రోడ్డు మీది నుంచి తుక్కుగూడ వరకు వచ్చి శ్రీశైలం రహదారి మీదుగా మహేశ్వరం గేట్ కమాన్ నుంచి ఆలయానికి చేరుకోవచ్చు.

ఆలయ చరిత్ర...

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విషు? భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది. 1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.



కేజీహెచ్ లో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కింగ్ జార్జి ఆసుపత్రిలో సిఎస్ఆర్ బ్లాక్ లో నిరంతరం విద్యుత్ ఉండేలా సోలార్‌పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున సి ఎస్ ఆర్ బ్లాక్ లో నూతన సోలార్ పవర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు అందించే వైద్యసేవలతో పాటు, రోగులకు, వారి సహాయకులకు అవసరమైన మౌళిక వసతులపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రోగులకు కూడా సకాలంలో వైద్య సేవలు అందజేస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో మరింత మెరుగైన వసతులు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని, దీనిలో భాగంగానే ఏ ఆర్ మిట్టల్ సంస్థ సి ఎస్ ఆర్ నిధులు రూ. 50 లక్షలతో 120 కె.వి సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏఆర్ మిట్టల్ సంస్థ సహకారంతో ఇలాంటి సోలార్ ప్లాంట్ విక్టోరియా ఆసుపత్రిలో రూ.50 లక్షలతో త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అదేవిధంగా మరో రూ.50 లక్షల నిధులతో చిన్నపిల్లల వసతి గృహాలను కూడా ఏ ఆర్ మిట్టల్ సంస్థ సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం సందర్భంగా రేడియాలజీ డిపార్ట్మెంట్ లో వైద్యులందరికీ అభినందనలు తెలియజేశారు. కె.జి.హెచ్ కు శాశ్వత బెంచీలను వితరణ చేసిన లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ సహకారంతో కేజీహెచ్ లో రోగుల సౌకర్యార్థం వివిధ వార్డుల్లో రూ. 50 వేలు విలువ గల శాశ్వత బెంచీలను జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరిండింటెంట్ అశోక్ కుమార్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బుచ్చిరాజు, డా.రాధాకృష్ణ, డా.సునీల్ కుమార్, డా ప్రసాద్.ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ వైజాగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రవీంద్రనాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఏం మహేష్, లైన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సూర్య ప్రకాష్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ వన్ బ్యాటర్ గిల్.. నెంబర్ వన్ బౌలర్ సిరాజ్

ముంబై: ఇండియన్ బ్యాటర్ శుభమన్ గిల్, బౌలర్ మహమ్మద్ సిరాజ్‌లు.. ఐసీసీ ర్యాంకింగ్స్)లో టాప్ ప్లేస్ కొట్టేశారు. బ్యాటింగ్‌లో గిల్, బౌలింగ్‌లో సిరాజ్‌లు నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. తాజాగా ఐసీసీ తన ర్యాంకుల జాబితాను రిలీజ్ చేసింది. చాన్నాళ్లుగా బ్యాటింగ్‌లో టాప్‌లో ఉన్న బాబర్ ఆజమ్ ర్యాంకు పడిపోయింది. బాబర్‌ను వెనక్కి నెట్టేసి.. గిల్ తొలి స్థానాన్ని చేజిక్కించుకున్నాడు. ఇటీవల మంచి ఫామ్‌లో ఉన్న గిల్.. ఆ స్థానాన్ని ఆక్రమించిన నాలుగవ ఇండియన్ బ్యాటర్‌గా నిలిచాడు. గతంలో సచిన్ టెండూల్కర్, ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ మాత్రమే నెంబర్ వన్ బ్యాటర్ స్థానాన్ని ఆక్రమించారు. వరల్డ్‌కప్‌లో గిల్ కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. శ్రీలంకతో 92, సౌతాఫ్రికాతో 23 రన్స్ చేశాడు. టోర్నీలోని ఆరు మ్యాచుల్లో అతను 219 రన్స్ చేశాడు. వరల్డ్‌కప్‌లో 8 మ్యాచ్‌లు ఆడిన గిల్ 282 రన్స్ చేశాడు. అయితే రెండున్నర ఏళ్లుగా వన్డే టాప్ బ్యాటర్ జాబితాలో ఉన్న బాబర్ తన స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. రెండో స్థానంలో ఉన్న గిల్ ఆ ప్లేస్‌ను ఆక్రమించేశాడు. బ్యాటర్లలో మూడు పాయింట్లు ముందుకు దూకిన కోహ్లీ.. ప్రస్తుతం నాలుగవ స్థానంలో ఉన్నారు.

ఈ నెల 9 నుండి 'వై ఏపీ నీడ్స్ జగన్'

- వైసిపి ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచిని ప్రజలకు చెప్పాలి
- పార్టీ శ్రేణులకు నగర అధ్యక్షుడు కోలా గురువులు పిలుపు

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : ఈ నెల 9 నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమం ప్రారంభ మవుతుందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వైసిపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోల గురువులు పేర్కొన్నారు. ఎండాడ లా కాలేజీ రోడ్లో గల పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, శాసన మండల సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఉత్తర సమన్వయకర్త కేకే రాజు లతో కలిసి ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే గత ప్రభుత్వంలో వృద్ధిరేటు 22వ స్థానంలో ఉండగా నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్బిఐ రిపోర్టు ప్రకారం దేశంలో ప్రథమ స్థానంలో ఉందని, గత చంద్రబాబు ప్రభుత్వంలో తలసరి ఆదాయంలో 17వ స్థానంలో ఉండగా నేడు దేశంలోనే తొమ్మిదో స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో గత చంద్రబాబు ప్రభుత్వ పాలనలో 34,108 ఉద్యోగాలు కల్పించగా జగన్మోహన్ రెడ్డి పాలనలో ఇప్పటి వరకు నాలుగు లక్షల 93 వేల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు.వ్యవసాయ రంగంలో చూసుకొంటే గత ప్రభుత్వంలో 27వ స్థానం లో ఉండగా నేడు 6వ స్థానం లో ఉందని ఇది ఒక ఆర్థిక విప్లవమని, మన ఆర్థిక వ్యవస్థ బాగుందని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి ఉండదన్నారు. పారిశ్రామిక వృద్ధిరేటులో ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వ హయాంలో 22వ స్థానంలో ఉండగా నేడు మూడవ స్థానంలో ఉందని, ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఆంధ్రప్రదేశ్ వరుసగా రెండు సంవత్సరాలుగా మొదటి స్థానంలో ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో 37,956 కొత్త ఎంఎస్ఎమ్ఈలు మాత్రమే స్థాపించబడ్డాయని అదే జగన్ ప్రభుత్వంలో ఆరు రెట్లు పెరిగి 2.5 లక్షలకు పెరిగిందని మన రాష్ట్రంలో ఉన్న ఎం ఎస్ ఎం ఇ లు ద్వారా 16. 57లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి హాయంలో మైక్రోసాఫ్ట్,జిందాల్, రిలయన్స్,ఆదాని లారెన్స్,సింథసిస్, టిసిఎస్,

ఇన్ఫోసిస్, హీరో మోటార్ కార్స్, హెూమా,గ్రాసింగ్ ఇండస్ట్రీస్,గ్రీన్ కో ఎనర్జీ వంటి దిగ్గజ పరిశ్రమలు ఆంధ్ర ప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టి తమ వ్యాపారాన్ని విస్తరించడంతో పాటు భారీ స్థాయిలో ఉపాధిని కల్పిస్తున్నాయన్నారు.

జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ఆంధ్రప్రదేశ్లో పాఠశాలల రూపు రేఖలను మార్చడానికి సుమారు 11,700 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 38,059 స్కూల్స్ పునరుద్ధరణ చేసిందని కోలా తెలిపారు.వైద్యారోగ్యరంగంలో ఈ నాలుగేళ్లలో పదివేలకు పైగా వైయస్సార్ విలేజ్ క్లినిక్ లు 1126 పిహెచ్ సిలు, 524 అర్బన్ క్లినిక్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి 1256 వైద్య శిబిరాల ద్వారా సుమారు 3.79 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయబడ్డాయని, ఆరు పాయింట్ నాలుగు కోట్ల మంది ప్రజలకు ఇంటివద్దె రాపిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారని తెలిపారు. వైసిపి ప్రభుత్వ పరిపాలనలో వచ్చిన విప్లవాత్మక మార్పులు గురించి ప్రజలకు చెప్పడం...ఆర్థిక ప్రగతిలో గతంలో ఎలా ఉండేవాళ్లం? ఇప్పుడేలా ఉన్నాం? అన్న అంశాలనూ వివరించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, తూర్పు నియోజకవర్గం పరిశీలకులు మొల్లి అప్పారావు, పేర్ల విజయ్ చందర్, ప రవి రెడ్డి పీల్లా సుజాత, మాధవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినతులకు నిర్ణీత కాలంలో పరిష్కారం చూపాలి

ఏమహారాణిపేట మండలస్థాయి జేకేసీలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని, సంతృప్తికర రీతిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. మహారాణిపేట తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న టర్నర్ చౌల్ట్రీ కల్యాణ మండపంలో బుధవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి

గణేశ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం అయ్యారు. స్థానిక మక్కా మసీదు పరిధిలోని బరియెల్ గ్రౌండ్ స్థలానికి ప్రత్యామ్నాయంగా మరొక చోట స్థలం ఇవ్వాలని ముస్లిం పెద్దలు వినతి సమర్పించారు. దీనిపై సానుకూలంగా

స్పందించిన జిల్లా కలెక్టర్ ఆనందపురం మండల పరిధిలో ప్రత్యామ్నాయ స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కుట్టు మిషన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పలువురు వినతులు అందించగా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. తాగునీటి వసతి, కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రెవెన్యూ, జీవీఎంసీ పరిధిలోని పలు అంశాలకు సంబంధించిన 20 వినతులను స్థానికులు ఈ

సందర్భంగా సమర్పించారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, తహశీల్దార్ ఆనంద్ కుమార్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదులో క్రమరాహిత్యాలు లేకుండా చూడాలి

విశాఖపట్టణం, నవంబర్ 08 : ఓటరు జాబితాలో క్రమరాహిత్యాలు లేకుండా చూడాలని , ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా డూప్లికేట్ ఓట్లను తొలగించే క్రమంలో జాగ్రత్త వహించాలని ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సూచించారు. ఒకే డోర్ నెంబర్లో అధిక ఓట్లు ఉన్నా.. ఒకరి పేరు మీద రెండు ఓట్లు ఉన్నా బీఎల్వోలు స్వయంగా ఆయా ఇళ్లకు వెళ్లి పరిశీలించాలని చెప్పారు. అన్ని వివరాలు సరిపోయాయి అనుకున్నాకే ఓట్లను తొలగించాలన్నారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపులో సంబంధిత ఓటరు నుంచి సమ్మతి తీసుకోవాలని స్పష్టం చేశారు. చిరునామా మారినా లేదా వలస వెళ్లిపోయినా వారి వివరాలను కచ్చితంగా తెలుసుకోవాలని అనంతరం తదుపరి చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు. బీఎల్వోలు ఓటు సవరణలు ఈఆర్వో 2.0 ద్వారా ఆన్లైన్ లో తప్పక అప్లోడ్ చేయాలన్నారు. బుధవారం

సాయంత్రం పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీల్వోలు, సూపర్ వైజర్లతో అక్కయ్యపాలెం షాదీఖానా ఫంక్షన్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ ప్రకారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై ఆరా తీశారు. ఓటర్ల జాబితా సవరణలో, డూప్లికేట్ ఓట్ల తొలగింపులో అనుసరించాల్సిన నియమ నిబంధనల గురించి వివరించారు. ఎన్నికల కమిషన్ నియమావళిని అందరూ తప్పకుండా జాబితా రూపకల్పనలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. చిన్న తప్పు కూడా లేకుండా అత్యంత పారదర్శకతతో కూడిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించేందుకు అందరూ కృషి చేయాలని జేసీ పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో మనసు పెట్టి పని చేయాలని, ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మంచి ప్రగతి కనబరచాలని హితవు పలికారు. అనంతరం పెందుర్తి లో జరిగిన సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని ఓటరు నమోదులో సవరణలు చేయుటకు గాను తీసుకోను చర్యలపై పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీల్వోలు, సూపర్ వైజర్ల కు దిశా నిర్దేశం చేసారు. సమావేశంలో డీఆర్వో కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ , జివిఎంసి జోనల్ కమీషనర్ తహశీల్దార్లు, బీఎల్వోలు, సూపర్ వైజర్లు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పర్యటించిన కార్మెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అమెరికా దేశం యొక్క ఇండియానా రాష్ట్రానికి చెందిన కార్మెల్ సిటీ , విశాఖ నగరం సిస్టర్ సిటీస్ అయిన నేపథ్యంలో, కార్మెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ జివిఎంసి ఆధ్వర్యంలో అధికారికంగా విశాఖ నగర పర్యటనకు బుధవారం విచ్చేశారు. బుధవారం ఆయన జివిఎంసి అదనపు కమీషనర్లు ఎస్.ఎస్.వర్మ, డాక్టర్ వి. సన్యాసిరావు తో కలిసి నగర పర్యటనలో భాగంగా మొట్ట మొదటిగా వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా వైజాగ్ పటం

చాంబర్ ఆఫ్ కామర్స్ యొక్క చరిత్రను పిపిటి ద్వారా ప్రెసిడెంట్ ఎం.సుదర్శన్ స్వామి కార్మెల్ సిటీ మేయర్ కు వివరించారు. అనంతరం మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ మాట్లాడుతూ, ఒక లక్ష జనాభా కలిగిన కార్మెల్ సిటీ లో 10% భారతీయులే నివసిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వారి నగరంలో పర్యావరణానికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ నగర ప్రజలు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడుపుతున్నారన్నారు. ప్రజలకు కావలసిన షాపింగ్ మాల్స్, వినోదాత్మకమైన కార్యక్రమాలు, అమ్యూజ్మెంట్స్, ఇతర సదుపాయాలు ఒకే ఆవరణలో ఏర్పరచడం వలన ప్రజలందరూ నడకమార్గం, సైకిల్ మార్గాన్ని ఎక్కువగా ఉపయోగించడం వలన, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ ను పాటించడం వలన, సిగ్నల్ ఫ్రీ జంక్షన్ ఉండటం వలన ఆ నగరంలో సంవత్సరానికి కేవలం పదిమంది మాత్రమే డెత్ లు నమోదు అవుతున్నాయి అన్నారు. అమెరికాలో ఇతర నగరాల కంటే అతి తక్కువ డెత్ రేటు కార్మెల్ సిటీలోనే

ఉందన్నారు. ప్రతి సంవత్సరం కార్మెల్ సిటీ కి వచ్చిన మొత్తం ఆదాయంలో 2 శాతం కల్చరల్ మరియు ఆర్ట్స్ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నామన్నారు. అనంతరం కైలాసగిరి నుండి నగరంలో గల వ్యూ పాయింట్లను , తెలుగు మ్యూజియం చరిత్రను సౌండ్ అండ్ లైట్ ప్రదర్శన ద్వారా వి ఏం ఆర్ డి ఎ జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర మేయర్ కు చూపించగా, మేయర్ తన కెమెరాలో పలు వ్యూ పాయింట్లను, చిత్రాలను బంధించారు. అనంతరం ఎంపీపీ కాలనీలో గల స్పోర్ట్ అరీనా ను , కుర్సురా సబ్ మెరైన్ మ్యూజియం ను సందర్శించిన ఆనంతరం కైలాసగిరి, అరీనా, కుర్సుర మ్యూజియం, నగర రోడ్లు, గ్రీనరీ ఎంతో అద్భుతంగా, అందంగా ఉన్నాయని మేయరు వర్ణిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్.ఎస్ .వర్మ, డా. V. సన్యాసి రావు, ఏం ఆర్ డి ఎ జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర, కార్యనిర్వాహక ఇంజనీర్ బలరామరాజు, యు . ఎన్.డి.పి కోఆర్డినేటర్ ఎన్. యస్.రాజమణి. ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com